RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 137 పేజీలు: 08 శనివారం01నవంబర్2025

# ఓట్ల కోసం మొసలి కన్నీరు

## బీఆర్ఎస్, బీజేపీది ఫెవీకాల్ బంధం

ప్రజా గొంతుక డెస్క్ పీజేఆర్ చనిపోతే ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ దుర్మార్గంగా అభ్యర్థిని నిలబెట్టిందని మండిపడ్డారు. నగరానికి గోదావరి నీళ్లు తెచ్చిన గొప్ప వ్యక్తి పీజేఆర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.సానుభూతితో గెలవాలని మొసలి కన్నీరు పెడుతున్నారని ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. సానుభూతి ఓట్లు అడిగే హక్కు అసలు బీఆర్ఎస్‌కు లేనే లేదని అన్నారు. బీఆర్ఎస్ కోసం బీజేపీ డమ్మీ అభ్యర్థిని పోటీలో పెట్టింది. బీఆర్ఎస్, బీజేపీది ఫెవీకాల్ బంధం. కావాలనే కుట్రపూరితంగా హైదరాబాద్ అభివృద్ధిని కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు.





# కారు, బుల్డోజర్ మధ్యే పోటీ

ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కేటీఆర్ కోరారు. ఉప ఎన్నికలో డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. అయితే.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయాలని అన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని ఆయన అభివర్ణించారు. పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్జోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# వరద బాధితులకు సీఎం పరిహారం

- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు
- పంట నష్టపోతే ఎకరాకు రూ.10వేలు సాయం

ప్రజా గొంతుక డెస్క్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊరట కలిగించే వార్త చెప్పారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం చెల్లించనున్నట్టుగా ప్రకటించారు.భారీ వర్షాలు, వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు పరిహారం అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. పంటనష్టం, పశు సంపద నష్టపోయిన చోట వారికి పరిహారం అందించాలని చెప్పారు. ఇల్లు మునిగిపోయిన ప్రతి ఇంటికి రూ. 15,000 ఆర్థిక సహాయం అందించేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఎకరా



పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



# త్వరలో 'శ్రీవారి వైద్యసేవ'

ప్రజా గొంతుక డెస్క్ టీటీడీ ఆస్పత్రుల్లో భక్తులు స్వచ్ఛంద సేవ అందించేలా 'శ్రీవారి వైద్యసేవ'ను త్వరలోనే ప్రారంభించాలని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు.తిరుపతి, తిరుమలలోని ఆయుర్వేద, స్విమ్స్, బర్డ్, చిన్నపిల్లల, అశ్విని ఆస్పత్రుల్లో రోగులకు సేవ చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఇందుకోసం శ్రీవారి వైద్యసేవా సెల్‌ను ఏర్పాటు చేయాలన్నారు.






# ఎన్టీఆర్ వైద్యసేవలు ప్రారంభం

ప్రజా గొంతుక డెస్క్ ఆస్పత్రుల యాజమాన్యం మధ్య జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. దీంతో ఆయా ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు కొనసాగిస్తున్నట్లు ప్రకటన విడుదలైంది.కాగా బయికాయిలు విడుదల చేయాలని ప్రైవేటు స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. దీంతో ఎన్టీఆర్ వైద్య సేవలు కొనసాగించేందుకు ప్రైవేటు ఆస్పత్రులు అంగీకరించాయి. దీంతో ఈ సేవలను వినియోగించుకునేందుకు రోగులకు లైన్ క్లియర్ అయింది.



# టెట్ అర్హత ఉండాల్సిందే..

ప్రజా గొంతుక డెస్క్ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల పాఠశాలలు (భవిత కేంద్రాలు)లో పనిచేస్తున్న స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు కూడా టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) అర్హత ఉండాల్సిందేనని శుక్రవారం హైకోర్టు స్పష్టంచేసింది.ఎన్సీటీఈ ప్రకారం ప్రత్యేక టీచర్లకు టెట్ ఉండాల్సిందేనని చెప్పారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు పిటిషన్లను కొట్టేస్తూ తీర్పు చెప్పింది.



# సామాన్యులు భయపడొద్దు.

ప్రజా గొంతుక డెస్క్ డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలిపెట్టు లాంటిదని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఎవరూ డీప్ ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదు.ఈ విషయంలో సామాన్యులు భయపడాల్సిన అవసరంలేదు" అని అన్నారు చిరు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 01 నవంబర్ 2025

# మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి



చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ తాళ్ల సింగరంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ గ్రామ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరి నరసింహా మాజీ ఎంపిటిసి మండారి మార్కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్ప వెంకటేశం దొనకొండ బాలయ్య సుక్క కృష్ణ దొరకొండ పెంటయ్య సుక్క రామచంద్రం దొనకొండ సంజీవ్ సుంకర బోని రాందాస్ దొనకొండ శీను పష్టం నరసింహ బొంగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు..

# తుపాకీతో బెదిరించిన నిందితుల అరెస్ట్ :సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి




ప్రజాగొంతుక న్యూస్ //సిద్దిపేట 31అక్టోబర్ 2025 సిద్దిపేట జిల్లాఅక్బర్ పేట్ -భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఈ నెల 28 వ తేదీ రోజున ఆర్ ఎం పిడాక్టర్ లక్ష్మి నర్సయ్య ఇంట్లోచొరబడి తుపాకీతో కుటుంబ సభ్యులను బెదిరించిన విషయంలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్టు సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి వివరించారు. నిందితులు భిక్షపతి, నర్సింలుఏకమలాకర్, బ్రాహ్మం ఆర్ఎం పి నరేందర్ రెడ్డి లను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వీళ్లంతా కలిసి తేలికగా డబ్బు సంపాదించాలన్న ఆశతో గ్యాంగ్ గా ఏర్పడి బెదిరింపులకు పాల్పడినట్టు తెలిపారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూంపల్లి మరియు దుబ్బాక మిడిదొడ్డి ఎస్సైలు పాల్గొన్నారు

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...సీపీఎం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:31ఇటీవల కురిసిన అకాల వర్షాలు,మొంథా తుఫాను వల్ల పంట పొలాలు పూర్తిగా నేలపై పడిపోయాయని, పంట కోత కు వచ్చే సమయానికి అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలం లోని ముకుందా పురం గ్రామం లో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పరామర్శించి, పడిపోయిన పంట పొలాల ను సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నేల పాలవడం తో ఆవేదన చెందుతున్నారని, ఎకరానికి 40వేలు పెట్టుబడి పెట్టి చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం వచ్చి తీవ్రంగా నష్ట పోయారని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వ్యవసాయ అధికారుల ద్వారా గ్రామాలలో నష్టపోయిన పంట పొలాలను సందర్శించి, పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం వెంటనే అందించి ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తిరంగారెడ్డి , మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, కుంచం శేఖర్, కోదండ చరణ్ రాజ్, వెంపటి మహేష్, పోలోజు సుదర్శన్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



# నిడమనూరు డిప్యూటీ తహసీల్దార్ కి భువనగిరి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సన్మానం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:31 భువనగిరి సోషల్ వెల్ఫేర్ స్టూడెంట్ ( పూర్వ విద్యార్థి ) హరిశ్చంద్ర ప్రసాద్ డిప్యూటీ తహసీల్దారుగా నిడమనూరు మండల కార్యాలయం లో నూతన బాధ్యతలు చేపట్టినందుకుగాను దళిత సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బొజ్జ చిన్న మాదిగ ,దళిత సంఘం సీనియర్ నాయకులు ( భువనగిరి పూర్వ విద్యార్థి ) ముదిగొండ వెంకటేశ్వర్లు భువనగిరి సోషల్ వెల్ఫేర్ సీనియర్ విద్యార్థి ముదిగొండ గోపాల్ , ఉప్పునూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. .. తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:31 నల్గొండ జిల్లా త్రిపురారం మండలం బోర్రాయపాలెం గ్రామంలోని శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో ఈరోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ ఆలయంలో ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మరియు బుచ్చిరెడ్డి, దేవాలయం చైర్మన్ బిట్టు రవి, కోట నాగిరెడ్డి, రఘుపతి రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు ఏమాత్రం సరికాదు.



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్ :అక్టోబర్:31 ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి..ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్.ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది..తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్ కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను అందరూ గౌరవించాలి..రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది....

# ఇదేం ప్రభుత్వం? రైతుల ముందొక మాట, అధికారుల ముందొక మాట రామారెడ్డిలో బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం



రామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిస్థితులు రైతులను కుదిపేశాయి. రైతుల సమస్యలపై స్పందించిన బీఆర్ఎస్ నాయకులు లింగాపురం శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల ముందొక మాట, అధికారుల ముందొక మాట మాట్లాడుతున్నారని ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తేమ శాతం పేరుతో రైతులను మభ్యపెడతారంటూ ప్రభుత్వాన్ని తిడుతూ, అవసరమైతే ధర్నాకు సిద్ధమని హెచ్చరించారు.

# వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రామకృష్ణ.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:31:: మద్దూరు న్యూస్::మొంథా తూఫాన్ ప్రభావం వల్ల మండలంలో లద్నూర్ మరియు మద్దూరు గ్రామాలలో దెబ్బతిని నేలకొరిగిన పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. గ్రామాల్లో పొలాల్లో తిరుగుతూ దెబ్బతిన్న పంట పొలాల వివరాలను సేకరించారు. ప్రాథమిక అంచనా మేరకు 50 నుండి 60 ఎకరాల వరకు వరి పంట తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు కురిసే వర్షాల వల్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వరి పొలంలో మడులలో నీరు నిల్వ ఉంచకుండా బయటికి పంపాలని అన్నారు. అనంతరం వర్షం తగ్గిన వెంటనే కింద పడ్డ వరి కట్టలుగా కట్టుకోవాలని తెలిపారు. ఐకెపి మరియు పిఎసిఎస్ సెంటర్లో వడ్లను తడవకుండా టార్పాలిన్స్ కవర్లను అందుబాటులో ఉంచుకొని భద్రపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.








# రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించండి.(రివా)

ప్రజాగొంతుక డెస్క్ అన్ని జిల్లా కేంద్రాలలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నల్ల బట్టని మూతికి కట్టుకొని మౌన దీక్ష చేసి ఇందిరాగాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వనైనది. ఈ సందర్భాన్ని ఉద్దేశించి సంకా బద్రినారాయణ, కిషన్ నాయక్, గోవర్ధన్, అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పెన్షనర్ల బకాయిలు ఇవ్వక ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. గత మార్చి 24 నుండి నేటి వరకు పెన్షనర్లకు రావాల్సిన జి ఎల్ ఐ సి, జిపిఎఫ్, కమిటేషన్, గ్రాటివిటీ, లీవ్ ఎన్క్యాష్మెంట్ డబ్బులు, ఒక్కొక్క ఉపాధ్యాయునికి 40 లక్షల నుండి 50 లక్షల వరకు రావలసి ఉన్నది, %ఆజీ×% కట్టలేకా అనేక మంది ప్రాణాలు వదిలారు. పదవీ విరమణ తర్వాత ఈ ప్రయోజనాలపై వృద్ధాప్య జీవితం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం వలన అనారోగ్య సమస్యలకు చికిత్స చేయించుకోలేక, పిల్లల పెళ్లిళ్లు, ఇతర ముఖ్యమైన ఇబ్బంది పడుతున్నారన్నారు.గత కొద్దిరోజుల నుండి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తున్నాము. ఆయన గాని ప్రభుత్వంలో కూడా స్పందన రావట్లేదు, వెంటనే ప్రభుత్వం మేము దాచుకున్న డబ్బులు మాకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని దశలవారీగా దర్నాలు మరియు ఆమరణ దీక్షతో ముందుకెళ్తామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మురళీధర స్వామి, యోగేశ్వరరావు, సుంకరి వెంకటేశ్వర్లు, వీరస్వామి,పద్మావతి, %ఐ%. పద్మ, నిరంజరెడ్డి, అస్మాతార,%ా% వెంకన్న, ఇమామ్,%ఖ% దర్గయ్య, విజయ్ కుమార్ మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 31:భారతదేశం మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి. సందర్భంగా ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాలగణేష్, ఏతేశ్యం, ప్రభులింగం గౌడ్, కమలయ్య గారి వెంకటేష్, ఈసారపు రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అంజయ్య, రాములు, గఫూర్, ఆదిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

-పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త, కోలా రవీందర్ ముదిరాజ్ కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31 ( ప్రజా గొంతుక )భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం సూరారం చౌరస్తాలో నార్త్ సిటీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.... అప్పటి నైజాం పాలనలో హైదరాబాదును విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి ఉపాధ్యాయులు రమేష్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## తెలంగాణ మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణస్వీకారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్ తెలంగాణ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఆయన తో రాజభవన్లో తెలంగాణ గవర్నర్ జిస్ట్ దేవ్ వర్మ ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తోపాటు ఇతర




మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అయితే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కేటాయించడంపై విపక్షాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తం చేశాయి. ఇది ఎన్నికల కోడ్ నిబంధన ఉల్లంఘన కిందకే వస్తుందని తెలిపారు.ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేశారు.దీనికి సంబంధించి అధికారులు గురువారం నాడే అన్ని ఏర్పాట్లు చేశారు.రాజ్ భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు.మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్, తదితర అంశాలపై అధికారులు ఏర్పాట్లు చేశారు.

## సిపిఎం నేత దారుణ హత్య

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర నియోజకవర్గ పరిధిలో చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన సిపిఎం రైతు సంఘం నేత, మాజీ సర్పంచ్ సామినేని రామారావు దారుణంగా హత్యకు గురయ్యాడు. ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లోకి ప్రవేశించి గొంతు కోసి హతమార్చారు. తాజాగా జరిగిన హత్యతో చింతకాని మండలంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సంఘటన స్థలాన్ని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించి నేరస్తులను పట్టుకునేందుకు ప్రత్యేక



టీములు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు... దిగ్భ్రాంతికి గురైన డిప్యూటీ సీఎం.. మధిర నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సిపిఎం సీనియర్ నేత సామినేని రామారావు రాజకీయ హత్యకు గురికావడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దోషులను చట్టపరంగా శిక్షిస్తామని పేర్కొన్నారు.కలుషిత హింస రాజకీయాలకు తావు లేదు అని డిప్యూటీ సీఎం అన్నారు. శాంతిభద్రతలపై ఖమ్మం పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్లూస్ టీం, స్లిప్పర్ డాగ్స్, సైబర్ టీం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అన్ని మార్గాలను ఉపయోగించి దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి అని డిప్యూటీ సీఎం పోలీస్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సీనియర్ నేత సామినేని రామారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. రామారావు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని పూర్తిస్థాయిలో ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.




## పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి-శశి కిరణ్ పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి

ప్రజాగొంతుక న్యూస్ //ప్రతినిది అద్దంకి నరసింహారావు సమా సమాజ స్థాపన కోసం, విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) ఖమ్మం జిల్లా 23వ మహాసభలు నవంబర్ 4న సత్తుపల్లి పట్టణంలో నిర్వహించబడనున్నాయి.ఈ మహాసభలను సామాజిక స్ఫూర్తితో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి శశి కిరణ్ పిలుపునిచ్చారు. స్థానిక తల్లాడ మండలం లో పి డి ఎస్ యూ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి శశి కిరణ్ మాట్లాడుతూ. "1960 దశకం చివరిలో దేశంలో, ప్రపంచవ్యాప్తంగా వెల్లువలా వచ్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాతంత్ర, జాతి విముక్తి ఉద్యమాల ప్రభావంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా పిడిఎస్‌యూ ఆవిర్భవించింది. జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కొలశంకర్, చేరాలు, రంగవల్లి, వరహాలు, రమణయ్య, సాంబయ్య వంటి విప్లవ విద్యార్థి వీరులు విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్యా స్థాపన కోసం, సమానత్వ సమాజం కోసం తమ ప్రాణాలను అర్పించారు" అని గుర్తుచేశారు."సామాజిక, ప్రజాతంత్ర, విప్లవోద్యమాలకు పురిటిగడ్డ అయిన చారిత్రాత్మక సత్తుపల్లి కేంద్రంలో ఖమ్మం జిల్లా మహాసభలు నిర్వహించడం గర్వకారణం. కావున ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు మహాసభల విజయవం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా తదితరులు పాల్గొన్నారు.రాజీవ్ గాంధీ, రాయాజ్, రాంచరణ్, విప్లవాభినందనాలతో,శశి కిరణ్ సహాయ కార్యదర్శి, పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా

## ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి వేడుకలు

తరిగొప్పుల మండలం: ప్రజా గొంతుక అక్టోబర్ 31 భారతదేశ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 41వ వర్ధంతి వేడుకలను తరిగొప్పుల మండల కేంద్రంలో గ్రామ శాఖ



అధ్యక్షులు పండుగ కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం పండ్లు మిఠాయి పంపిణీ చేశారు ,ఇట్టి కార్యక్రమంలో జనగామ జిల్లా కార్యదర్శి బృంగి శివకుమార్ .మండల కార్యదర్శి పింగిలి ఇంద్రారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకరి యాదగిరి, మరియు సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల నవీన్, అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## పాడి పశువులలో పునరత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు

–పశువైద్యాధికారి ఉమా కుమారి...... ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలో ఇల్లూరు, సిరిపురం, గ్రామాలలో పశువులకు "ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వైద్య శిబిరాలు" నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ముఖ్యంగా పాడి పశువుల పునరుత్పత్తి పెంపొందించడానికి పశు పోషకులకు సూచనలు తెలిపారు ఈనిన తర్వాత గేదలు 60 నుండి 90 రోజులలో తిరిగి చూలి కట్టించాలి ఎదకురాని పాడి పశువులని వైద్యుల సలహాతో చికిత్స చేయించి మందులు వాడాలి కొన్ని పశువులు వీర్య దానం చేసిన తర్వాత 2– 3 రోజులకు పశువులు మళ్లీ ఎదకొస్తాయి మొదటి ఎదలో అండం విడుదల అవదు అప్పుడు మళ్లీ రెండో ఎదకు వీర్య దానం చేస్తే గర్భధారణ సంభవిస్తుంది కొన్ని పరిస్థితుల్లో ఆలస్యంగా అండోత్పత్తి విడుదల కాలంలో వ్యత్యాసాలు ఉంటాయి కాబట్టి మరల 3 రోజులు వీర్యదానం చేయిస్తే గర్భధారణ సంభవిస్తుంది కొన్ని సందర్భాలలో చూడి కట్టిన పశువులు మూడు నాలుగు నెలల చూడిగా ఉన్నప్పుడు ఎద లక్షణాలు చూపిస్తాయి దీనిని గెస్టేషన్ హీట్ అంటారు రైతులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉంటూ వైద్యుల సలహాలు తీసుకొని పాటించాలి.



## కవిత అక్క ఆధ్వర్యంలో జాగృతి లో చేరిన నల్ల శ్రీకాంత్ జాంభవ్..

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:31జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి, దేవరకొండ, ముద్దుబిడ్డ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పలె నిషా ఆధ్వర్యంలో జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క చేతుల మీదుగా కండువా జాగృతి కండువా కప్పించుకున్న నల్ల శ్రీకాంత్ జాంభవ్, టీం అనుచరులు తరుణ్ చారి , కుంభం అనిల్ గౌడ్, రామావత్ పవన్ నాయక్, రాజు, శివ, గణేష్, సాయి, రాజేష్, సహా 60 మంది చేరడం జరిగింది..

## మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సర్దార్ పటేల్ 150 జయంతి వేడుక.

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్




వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి జయదాస్ మాట్లాడుతూ ఉక్కుమనిషి, ఇండియన్ బిస్మార్క్ బిరుదులు కలిగిన పటేల్ స్వతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన తొలి భారత హోం మంత్రిగా రాజ్యసభ సభ్యుడిగా తొలి ఉప ప్రధానిగా ప్రాథమిక హక్కుల చైర్మన్ గా తమదైన శైలిలో దేశానికి సేవన్ అందించినారు.ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి తౌరియా యు కృష్ణ %+% విక్రమ్ కె గురవయ్య, జి కృష్ణ ఆర్.సి ఎహెచ్ సాంబయ్య బి ఉపేందర్ టీ నాగరాజు టీ దేవదాస్ ఎం లాలయ్య కె కొండలరావు తదితరులు అధ్యాపకులు పాల్గొని ఉన్నారు.

## కారుకు, బుల్డోజర్‌కు మధ్య పోటీ నడుస్తోంది

బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు.



తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ.. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. ఒక్క హామీని కూడా అమలు చేయలేదని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ మండిపడ్డారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ కోరారు. ఉప ఎన్నికలో డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. అయితే.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయాలని అన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని ఆయన అభివర్ణించారు. పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్జోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలపై కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ఆయన ధైర్యం చెప్పారు. మీరు ధైర్యం చేయండి.. ఎవరైనా బెదిరిస్తే వారి సంగతి తర్వాత చూద్దామని అన్నారు. ప్రజలకు తాము ఎప్పటికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పనిచేయాలని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ కోరారు

## స్వర్గీయ ఇందిరాగాంధీ కి ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మన భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రి,భారతరత్న ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 41 వ వర్ధంతిని పురస్కరించుకొని మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి



ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశయాలను కొనసాగించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ ముప్వ వెంకయ్య బాబు పత్తేపరపు సంగయ్య పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు బండారు నరసింహారావు మోదుగు బాబు రామారావు దోర్నాల సునీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపసాల రామకృష్ణ జాకీర్ హుస్సేన్ యన్నం కోటేశ్వరరావు మొండితోక సుధాకర్ దేవి శెట్టి రంగా చల్లా శ్రీనివాసరెడ్డి చేకూరి నాగార్జున దూదేకుల జానీ మొదలవారు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం01నవంబర్2025

## మండల స్థాయి క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి

# అండర్ 17 కబడ్డీ కీ ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరువు పుల్లారావుమధిర:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచారు. క్రీడా విభాగాల్లో చక్కని ప్రదర్శన కనబరచి పాఠశాలకి గౌరవాన్ని తీసుకొచ్చారు. ముఖ్యంగా అండర్ 17 కబడ్డీ విభాగంలో మొత్తం ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు డైరెక్టర్ చందు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.లిఎంపికైన విద్యార్థులు:లి అండర్ 17 కబడ్డీ బాలికల విభాగంబి. ఉదయశ్రీ (తండ్రి పేరు: హనుమంతరావు) ఎస్. బాలపౌర్ణిక (తండ్రి పేరు: రాంబాబు) ఎం. మౌనిక (తండ్రి పేరు: రామకృష్ణ) వై. నవ్య రెడ్డి (తండ్రి పేరు: ఆదిరెడ్డి) అండర్ 17 కబడ్డీ బాలుర విభాగండి. నాగ అఖిల్ (తండ్రి పేరు: హనుమంతరావు) ఎస్.డి. అహ్మద్ (తండ్రి పేరు: ఇక్బాల్) ఎంపికైన విద్యార్థులు ప్రస్తుతం జిల్లా స్థాయి క్రీడలకు శిక్షణ పొందుతూ సన్నద్ధమవుతున్నారు. 2 వ తారీకు సర్దార్ పటేల్ స్టేడియం జరుగు అండర్ 17 విభాగంలో పాల్గొంటారు. అలాగే గర్ల్స్ 3వ తారీకు తనికెళ్ల జరుగు అండర్ 17 గర్ల్స్ విభాగంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు పి.డి. మరియు పి.ఇ.టీ.లు ప్రవీణ్ కుమార్ శివ కరిష్మా అలాగే ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల సమాజం మొత్తం వారికి భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలియజేసింది.



## నల్గొండలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన రాజాకిషోర్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:31నల్గొండలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన రాజాకిషోర్, ఈ సందర్భంగా నిర్వాహకురాలు ఏర్పుల జ్యోతి మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ కాన్సెప్ట్ ఇంతవరకు ఎక్కడా లేదని మొదటగా నల్గొండలో సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రైట్యనర్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో ముఖ్యంగా కలెక్షన్ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్ ఈ బుక్స్ స్టడీ మెటీరియల్ వీడియోస్ రూపకంగా పైవన్నీ జస్ట్ వన్ క్లిక్ ద్వారా ఒకే దగ్గర లైబ్రరీలో అందుబాటులో ఉండుటకు ఈ యొక్క సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు , రాజకిషోర్ నల్గొండలో సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రైట్యనర్ డిజిటల్ లైబ్రరీలో కంప్యూటర్స్ ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో నేర్చుకోవడంతోపాటు టెక్నాలజీని అందిపుచ్చుకొని ఉద్యోగ ఉద్యోగ అవకాశాలను స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ఏ కోర్సులు చదువుతే భవిష్యత్తు బాగుంటుందో తెలియజేస్తూ జీవితంలో విజయం సాధించిన కొందరి గురించి విద్యార్థులకి చెప్పారు ఏఐపై అవగాహన పెంచుకోవాలని సూచించారు అనంతరం సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రైట్యనర్ దినేష్ త్యాగి తో విద్యార్థులకి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రేరణ ఇప్పించారు ఈ కార్యక్రమంలో జ్యోతి, పద్మ ,అనిత రెడ్డి, రాణి మరి విద్యార్థులు లైబ్రరీకి పాల్గొన్నారు





## విద్యార్థులకు బహుమతుల ప్రధానం.





ప్రజాగొంతుక (పాపన్నపేట, అక్టోబర్ 31)జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు, ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ముందుగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పోటీలలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు బహుమతులను ఎస్సై చేతులమీదుగా ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు అంజాగౌడ్, ప్రవీణ్, నింగప్ప, కృష్ణ కాంత్, రియాజ్, మోహన్ రావు నాగరాజు, అనిల్ ,విశ్వనాధ్ సుభాష్ తో పాటు పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శించిన బిజెపి నాయకులు.



బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 31: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్ధిపేట నియోజకవర్గం శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల దివంగత సత్యనారాయణ రావు గారికి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తన్నీరు హరీష్ రావు గారిని పరామర్శించి సంతాపం తెలియజేశారు. అనంతరం కొండల్ రావు, అశోక్ సాదుల మాట్లాడుతూ దివంగత సత్యనారాయణ రావు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 31 : మెదక్ జిల్లా.శివంపేట మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గారు కొనుగోలు కేంద్ర పరిశీలించిన సందర్భంగా వారి వెంట తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య, నర్సాపూర్ ఆర్డిఓమహిపాల్రెడ్డి శివంపేట ఎమ్మార్వో కమలాద్రి శివంపేట సొసైటీ దగ్గర కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారుకొనుగోలుకేంద్రాలను రైతులను అడిగి సమస్యలు ఉన్నాయా అని అడిగారు కొనుగోలు కేంద్రం వద్ద వచ్చిన వరి ధాన్యం నిలువ లేకుండా సరైన అమలులో పెట్టి వెంటనే పంపించాలని కలెక్టర్ అన్నారు. తొందరగా తీసుకోవడానికి జిల్లా అధికారి లకు కలెక్టర్ చెప్పడం జరిగింది. రైతుల వరి ధాన్యాన్ని వెంటనే తస్మిల్లాక తరలించాలని అన్నారు సరైన అమలు పెట్టి కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని కలెక్టర్ గారు అన్నారు సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వడ్డెర కులాన్ని బీసీ ఏ నుండి తొలగించి ఎస్టి జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం అధ్యక్షుడు



ప్రజా గొంతుక అక్టోబర్ 31 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ వడ్డెర కులాన్ని బి సి ఏ నుండి తొలగించి ఎస్టీ జాబితాలో జాబితాలో చేర్చాలి వడ్డెర సంఘం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ ఎన్నికలలో మా యొక్క ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులు మొత్తం మాకు పూర్తిగా తెలుసు కాబట్టి మీయొక్క డిమాండు గదా 25 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారు తప్పకుండా ఎస్టి జాబితాలో అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు బిల్లును పంపుతాము అని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చాలా బహిరంగ సభలలో చెప్పారు అయినా మా యొక్క రాష్ట్ర నాయకులు ఎన్నో సందర్భాలలో చంద్రశేఖర రావు వారి మంత్రివర్గ సహచార బృందాన్ని కలిసి ఎంజాయ్ వినతి పత్రాలు అందజేశాము అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయారు రెండు సంవత్సరాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అప్పటి పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి చాలా బహిరంగ సభలలో అలాగే మునుగోడు లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తప్పకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి మీ యొక్క వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని హామీ ఇచ్చారు అయినా ఇంతవరకు ఈ ప్రభుత్వం కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయారు తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర కులం వారు ఎంత దీనమైన స్థితిలో బతుకుతున్నారో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రాజకీయ నాయకులకు తెలుసు మా జీవితాంతం రాళ్లు కట్టుకోవడం కంకర కొట్టుకోవడం పెద్ద పెద్ద ప్రాజెక్టులలో పనులు చేసుకుంటూ చాలా చోట్ల బ్లాస్టింగ్ చేసేటప్పుడు కాళ్లు చేతులు తెగి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి మా యొక్క పిల్లలను కార్పోరేట్ పెద్ద పెద్ద చదువులు చదివించుకోలేకపోతున్నాము అందుకని మా యొక్క పిల్లలను కూడా గుట్టల పొంటి మావంటే రాళ్లు కంకర కొట్టుకుంటూ బతుకుతున్నాము దయచేసి ఇప్పుడైనా మా యొక్క బాధలను అర్థం చేసుకొని మమ్మల్ని కనికరించి ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సహచర మంత్రివర్గం బృందాన్ని వేడుకుంటున్నాము








## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా2కే రన్

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 31) సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారం ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 2కే రన్ పోటీలు నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో 200 మంది యువకులు పాల్గొనగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి రన్నింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు పాపన్నపేట నుండి నార్సింగ్ వరకు నిర్వహించారు. అనంతరం పరుగు పందెంలో గెలుపొందిన యువకులకు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషిగా పేరుగాంచి న వ్యక్తిని అన్నారు. ఆయన 1875 అక్టోబర్ 31న గుజరాత్లోని నాడీయార్లో జన్మించి దేశం కోసం పోరాడి స్వతంత్ర సమరయోధుడిగానే కాకుండా సంస్థానాలను భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషి చేశాడని ఎస్ఐ తెలిపారు.



## మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:31:: మద్దూరు న్యూస్:: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ మాట్లాడుతు, జాతీయ సమైక్యత గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ స్వాతంత్రం అనంతరం 565 సంస్థానాలలో 562 స్వచ్ఛందంగా విలీనం కాగా జూనాగఘడ్, జమ్మూ కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలను భారతదేశంలో విలియం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలకపాత్రను పోషించడం జరిగిందన్నారు. అనంతరం అతని జన్మదినాన్ని పురస్కరించుకొని, ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా పిలుస్తామని, సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా కళాశాల విద్యార్థిని విద్యార్థుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకను విజయవంతం చేయడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## బాల్య వివాహాలు జరగకుండా చూడాలి.



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. శివంపేటలో డబ్ల్యూడిసిడబ్ల్యూ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 31:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో ,బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం శివంపేట మండల కేంద్రంలో డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అనంతరం డిడబ్ల్యుఓ, హేమ భార్గవి మేడం మాట్లాడుతూ గ్రామాలు తండాల్లో బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా , డబ్ల్యూడిసిడబ్ల్యూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో ,ఏపీఎం ,సేవా ఎన్జీవో సున్నం సతీశ్ డెక్కన్ ఎన్జీవో యాదగిరి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష, వసుమతి, డాక్టర్, ఐకెపి, అంగన్వాడి, ఆశ, పంచాయతీ సెక్రటేరియట్ లు ఐసిపిఎస్ సిబ్బంది బరోసా సిబ్బంది షి టీమ్ సిబంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వలిగొండలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి



వలిగొండ అక్టోబర్ 31 ప్రజా గొంతుక ప్రతినిధి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య మాట్లాడుతూ స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేద ప్రజలకు అనేక సేవలు చేశారని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బత్తిని లింగయ్య బత్తిని సత్యనారాయణ పాలకూర్ల వెంకటేశం సహదేవ్ చిలుగురి సత్తిరెడ్డి కొండూరు భాస్కర్ సంజీవరెడ్డి మల్లేష్ మారగొని సురేష్ ఐటిపాముల పుష్ప ఎక్కలదేవి ప్రమీల బత్తిని నిర్మల తదితరులు పాల్గొన్నారు

## ఆగం చేసిన అకాల వర్షం తడిసిన ధాన్యం



జగిత్యాల జిల్లా అక్టోబర్ 31 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మెంథా తుపాను కారణంగా వరి పంట నీట మునిగింది కోత అనంతరం ఎండబెట్టిన ధాన్యాని కాపాడుకొనేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తున్నారు అకాల వర్షాలకు ధాన్యం తడిచి మొలకెత్తింది ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందకుండ పడువుతుండటంతో రైతులు తీవ్ర అవేదన వ్యక్తం చేశారు రాములపల్లి నుండి వెంగళాయిపేట వరకు ప్రధాన రహదారి వెంట సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ఎటు చూసినా ఆరబెట్టిన ధాన్యమే కనిపిస్తుంది ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు




## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని యూనిటీ ఫర్ రన్ కార్యక్రమం.

శివంపేట మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 31: మెదక్ జిల్లా శివాంపేట మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని యూనిటీ ఫర్ రన్ కార్యక్రమం చేపట్టారు. శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు,యువకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతీయ సమైక్యతను పాటు పడతామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

ఎండి జహంగీర్ వలిగొండ అక్టోబర్ 31 ప్రజా గొంతుక ప్రతినిధి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని తలసి మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండిజహంగీర్ అన్నారు శుక్రవారం వలిగొండలో సిపిఎం నాయకులతోపర్యటించిన సందర్భంగా వలిగొండ మార్కెట్ యార్డులో ధాన్యం కొట్టుకుపోయి నష్టపోయిన రైతులందరికీ వెంటనే ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని ఆయన మాట్లాడారు.. అధికారులు పర్యటించిన కనీసం రైతులను ఆదుకునే చర్యలను చేపట్టలేదని ఇప్పటికైనా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మార్టూరు బాలరాజ్ సిరిపంగి స్వామి కూర శ్రీనివాస్ దుబ్బ లింగం బుచ్చిరెడ్డి నానించర్ల రమేష్ రైతులు గంగదారి రాములు మునుకుంట్ల సుశీల పబ్బు కర్ణాకర్ మల్గ నరేష్ అనూష ఆవుల నరేష్ మోటే స్వాతి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు



ప్రజా గొంతుక వరంగల్ వరంగల్ జిల్లాలోనీ బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో రెండు రోజులపాటు జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటింగ్ టెక్నాలజీ విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో దేశ విదేశాల నుండి వచ్చిన పరిశోధకులు 256 పరిశోధన పత్రాలను సమర్పించారు.వానిజ్య, వ్యవసాయ రంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం కాలుష్య రహిత స్మార్ట్ సిటీస్ సెన్సార్లెస్ వెహికిల్ కంట్రోల్ వంటి పరిశోధన పత్రాలు విశేష ఆకర్షణగా నిలిచాయి ఈ పత్రాలు భవిష్యత్తు సాంకేతిక అభివృద్ధికి దారితీయగలవని నిపుణులు అభిప్రాయపడ్డారు.ముగింపు సమావేశంలో వాగ్దేవి విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ వాణిదేవి మాట్లాడుతూ విద్య, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు నూతన ఆవిష్కరణల్లో చురుకైన పాత్ర వహించాలని ఆమె సూచించారు. ఇలాంటి సదస్సులు ప్రతీ సంవత్సరం నిర్వహించేలా అధ్యాపకులను ప్రోత్సహించారు.సదస్సు ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయ్యద్ ముస్తాక్ అహమ్మద్, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు శంకుస్థాపనలో కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపెట్ కె.వి.ఆర్ వ్యాలీ లోని రోడ్ నెం.8 లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా సమ్యసపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మారావు, మనోజ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గురువారెడ్డి, ఏ సురేష్ చంద్ర, జె .ధర్మారావు, హరి వర్ధన్ రావు, శ్రీదేవి, రమాదేవి, జ్యోతి, విజయ్ చంద్ర, సందీప్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ఎన్ఎంసీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బ్యాంక్ లాక్ పరీక్షలు ఆలస్యం విద్యార్థుల అకాడమిక్స్ సంవత్సర ప్రమాదంలో




ప్రజా గొంతుక అక్టోబర్ 31 డివిజన్ ప్రతినిధి శ్రీరామదాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బ్యాక్లాగ్ పరీక్షలు సమయానికి నిర్వహించకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు సంవత్సరాలుగా పరీక్షల షెడ్యూల్ ఆలస్యం అవుతుండటంతో విద్యార్థులు తమ విద్యా సంవత్సరాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొంది.విద్యార్థులు తమ ఫైనల్ డిగ్రీ పూర్తిచేసుకోవడానికి లేదా ఉన్నత చదువులు కొనసాగించడానికి బ్యాక్లాగ్ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. అయితే, పరీక్షలు నిర్వహించకపోవడంతో చాలా మంది విద్యార్థులు అడ్మిషన్లు కోల్పోయారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు కూడా అర్హత పొందలేకపోయారు. ఈ సమస్యపై విద్యార్థులు పలు సార్లు ప్రజావాణి, ఉన్నత విద్యా మండలి, యూనివర్సిటీ అధికారులకు ఫిర్యాదులు చేసారు. కానీ ఇప్పటివరకు సరైన స్పందన రాలేదు.విద్యార్థులు చెబుతున్నదేమిటంటే, యూనివర్సిటీ మరియు తెలంగాణ ఉన్నత విద్యా మండలి మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత పెరిగింది. పరీక్షల షెడ్యూల్ గురించి స్పష్టమైన సమాచారం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.యూనివర్సిటీలు యూజీసీ ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ (%ాణూ%) నిబంధనల ప్రకారం సంవత్సరానికి కనీసం రెండు సార్లు పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నియమాన్ని ఉల్లంఘించడం వల్ల విద్యార్థుల విద్యా హక్కు నష్టపోతోందని బాధితులు చెబుతున్నారు.విద్యార్థులు ప్రభుత్వాన్ని, ఉన్నత విద్యా మండలిని మరియు యూనివర్సిటీ అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బ్యాక్లాగ్ పరీక్షలకు నిర్దిష్టమైన తేదీలు ప్రకటించి, విద్యార్థుల అకడమిక్ సంవత్సరం రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం01నవంబర్2025



## వర్ధన్నపేట మండలంలో పంటల నష్టం పరిశీలించిన టిఆర్ఎస్‌నేతలు

ప్రజా గొంతుక వర్ధన్నపేట ఇటీవల వర్షాల కారణంగా వర్ధన్నపేట మండలంలోని అనేక గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుల నేతృత్వంలో పార్టీ నాయకులు నష్టపోయిన పంటపొలాలను పరిశీలించారుతదనంతరం నేతలు తాహసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు ప్రతి రైతు నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి, ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం తక్షణమే అందించాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసుదన్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్మండ్ల యెలెందేర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దుగ్యాల మాధవరావు, మారిపట్ల సురేష్, మాజీ సర్పంచ్ పొనుగోటి భాస్కర్ రావు, పెంచాల కుమారస్వామి, మాజీ దేవస్థానం చైర్మన్ ఎరుగొండ వేణుగోపాలరావు, మండల యూత్ చందర్ రావు, కౌన్సిలర్ శ్రీను, గ్రామ అధ్యక్షులు మంద నరసయ్య, ఉప్పలయ్య, తిరుపతి సురేష్, చిట్యారి శ్యామ్, సాయన్న, నవీన్, కృష్ణ, పిట్టల రాజు, ఎండ్ రహీం, సందీప్, వీరేందర్, వీరన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్15 సమస్యపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



మహేశ్వరం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ చోరువతో దిగివచ్చిన ప్రభుత్వం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్దపులి నాగారం మీదుగా శంషాబాద్ వెళ్లే రహదారి పెద్ద గోల్కొండ వద్ద ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 15 నీరు నిలిచిపోవడంతో.. చిన్న గోల్కొండ చెరువు నరసింహ కుంట అడుగు ఎత్తు తగ్గించాలని మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. శుక్రవారం పెద్ద గోల్కొండ వద్ద ఉన్న సమస్య పట్ల చుట్టూ ఉన్న గ్రామ ప్రజలందరితో.. మాట్లాడి ప్రతి ఒక్కరి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం చిన్న గోల్కొండ . నరసింహ కుంట చెరువును సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం స్థానికంగా ఉన్న నాయకులతో మాట్లాడటం జరిగింది. మహేశ్వరం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ మాట్లాడుతూ.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి సమస్యపై వెంటనే స్పందించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్న గోల్కొండ బాదురు గూడా, పెద్ద గోల్కొండ, పెద్దపులి నాగారం, పడమటి తండా, నందు పల్లి, గ్రామస్తులు.. ఈ యొక్క సమస్యపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి తెలియజేయడం జరిగింది వీలైనంత తొందరలో.. సమస్య పరిష్కారం చేస్తానని రంగనాథ్ తెలియజేయడం జరిగింది మాజీ ఎంపీపీ కొం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ ప్రత్యేకగా చుట్టుపక్కల ప్రజల సమస్య తీరాలంటూ.. చాలా రోజుల నుండి.. ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.. అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి వినతిపత్రం అందజేసి.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ విముక్తి.. కల్పించే ప్రయత్నం చేసినందుకు.. నాయకులు అభిమానులు కార్యకర్తలు కుండే వెంకటేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

## ఆగం చేసిన అకాల వర్షం రైతన్నలకు ఆరిగోశ



జగిత్యాల జిల్లా అక్టోబర్ 31 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మెంథా తుపాను కారణంగా వరి పంట నీట మునిగింది కోత అనంతరం ఎండబెట్టిన ధాన్యాని కాపాడుకొనేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తున్నారు అకాల వర్షాలకు ధాన్యం తడిచి మొలకెత్తింది ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందకుండ పడువుతుండటంతో రైతులు తీవ్ర అవేదన వ్యక్తం చేశారు గొల్లపల్లి నుండి తిరుమలపురం వరకు రహదారి వెంట సుమారు మూడు కిలోమీటర్ల మేర ఎటు చూసినా ఆరబెట్టిన ధాన్యమే కనిపిస్తుంది ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలి. రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/31 తడిసిన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. బి ఆర్ ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అశ్వాపురం : మొంథా తుఫానుతో అధిక వర్షపాతంతో నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని ఎకరానికి 50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని,తడిసిన పత్తిని మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని బి ఆర్ ఎస్ అశ్వాపురం మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో తుఫానుకు దెబ్బతిన్న పంటచేలను పరిశీలించారు. అనంతరం బి ఆర్ ఎస్ మండల కార్యాలయంలో వారు విలేఖరుల తో మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఈ సంవత్సరం పత్తి సాగు చేస్తున్న రైతులు అకాల వర్షాలతో,అధిక వర్షపాతంతో పూర్తిగా నష్టపోయారన్నారు. దుక్కి దున్ని విత్తనాలను కొనుగోలుచేసి పైపాట్లు చేసి చీడపీడలు ఆశించకుండా మందులు కొట్టి, పంటకు పోషకాలను అందించి అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టినా,ఆరుగాలం శ్రమించిన రైతుల కష్టం అకాల వర్షాలతో కొట్టుకుపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతులు తీరా పంట చేతికి వచ్చే దశలో వచ్చిన ప్రకృతి విలయతాండవానికి పూత, పిందెలు,కాయలు,రాలిపోయిచేతికి వచ్చిన పంట తీసుకుందామనుకున్న దశలో వర్షాలకు పత్తి కారిపోయి తీవ్రంగా నష్టపోయి వారి జీవితాలు కుదేలైనాయన్నారు. కొన్ని కొన్ని గ్రామాల్లో వచ్చిన వరదలకు చేలు మొత్తం నేలకు అతుక్కున్నాయన్నారు. భూసారాన్ని పట్టి ఎకరానికి 10 నుండి 12 క్వింటాలు వచ్చే పత్తి దిగుబడి నేడు మూడు నాలుగు క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అధిక వర్షపాతంతో కూడిన తేమతో పత్తి చేలు తెగుళ్లకు గురి అయి తీవ్రంగా నష్టపోయి,పెట్టుబడులు కూడా రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని ఎకరానికి 50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నిదేధికలు పంపి రైతులను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారులు కూడా తడిసిన పత్తిని తేమ శాతం అని కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇచ్చి సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను ఆదుకొని నష్టపరిహారం ఇవ్వని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ తరుపున రైతులందరినీ ఏకం చేసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

### మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు గారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి తండ్రి గారు కీ.శే. సత్యనారాయణ రావు ఇటీవల స్వర్గస్థులవగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడుని ప్రార్ధించి, హరీష్ రావుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య .




## పత్తిపాకలో పశువైద్య శిభిరం

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట(అక్టోబర్ 31) హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో పశుసంపదలో అగ్రస్థానం నిలిచిన పత్తిపాక గ్రామంలో ఉన్నటువంటి పశు వులకు స్థానిక పశువైద్యాధికారి సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 120 తెల్లజాతి పశువులకు 125 నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ గ్రామ కార్యకర్త పోరండ్ల.భానుమతి మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేయించి మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రవి రమేష్ బాబు,సదానందం, ప్రజ్వాల్ డైరెక్టర్ ఎడ్ల రజిత, పిన్నింటి కిషన్ రెడ్డి, చిట్టీరెడ్డి జయపాలరెడ్డి,రాజిరెడ్డి,చిట్టీరెడ్డి సాంబరెడ్డి, బొగం సాంబరాజు, మాందాడి రాజు, పున్నం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

టిఎం పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కోల కరుణాకర్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 31)సూర్యాపేట:ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కోల కరుణాకర్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు చేయూతను అందించడానికి గత కొన్నేళ్ళుగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడుతుందని చేప పిల్లల పంపిణీ లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ పథకంలో 80. 100ఎంఎం చేప పిల్లలకు ధర ఒక రూపాయి1.50 పైసలు 35 40 ఎంఎం చేప పిల్లలకు ధర రూపాయలు 50 పైసలు కాంట్రాక్టర్లకు చెల్లిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకంలో చేప పిల్లలు నాణ్యత బాగుంటుందని మత్స్యకారులు, మత్స్య సొసైటీ అకౌంట్లో డబ్బులు జమ చేస్తే కాంటాక్టు మాత్రం వారికి నచ్చిన చేప పిల్లలు తెచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చేప పిల్లల నాణ్యత కు సంబంధించి గ్రేడ్ లైన్స్ విదల చేసి చాప పిల్లల పంపిణీ పై మోనిటరింగ్ చేస్తూ మత్స్యకారులను ఆదుకోవాలని లేనిపక్షంలో మత్స్యకారులు నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. కొన్నేళ్లుగా మత్స్యకారుల అకౌంట్లో చేపపిల్లల బదులు డబ్బులు వేస్తే నాణ్యత గల చేప పిల్ల తీసుకుంటామని మత్స్యకారులు ఎన్నోసార్లు చెప్పినా కూడా ప్రభుత్వాలు పట్టిచుకోవడం లేదని ప్రభుత్వం ఇప్పటికైనా టెండర్ల విధానం మానుకొని ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని మత్స్యకారుల సొసైటీ అకౌంట్లోకి డబ్బులను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి నాయకులు సాయిని మనోహర్, మహేషు, గణేశు, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

చౌటుప్పల్,(ప్రజా గొంతుక న్యూస్) భారత ఐక్యత సంకల్పానికి సజీవ నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సామాజిక కార్యకర్త చినుకని యువరాజు పేర్కొన్నారు.శుక్రవారం పట్టణ కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన శిక్షణ కేంద్రంలో సాహితి సిస్టమ్స్ ఆధ్వర్యంలో భారత తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శిక్షణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి గంజి శ్రీరాములు పూలమాల సమర్పించి ఘనంగా నివాళులార్పించారు.ఈ కార్యక్రమంకి సామజిక కార్యకర్త చినుకని యువరాజు పాల్గొని మాట్లాడారు. రాజ్యాల విలీనంలో ఆయన చూపిన దౌత్య చతురత ధైర్యం దేశం పై ఉన్న నిస్వార్థ ప్రేమ కారణంగా ఆయనను భారత ఐక్యత శిల్పి అని ఉక్కుమనిషి అని స్మరిస్తారని తెలిపారు. భారత పరిపాలన వ్యవస్థకు మద్దతు స్తంభంగా ఉంటుందని అన్నారు.ఆయన చూపిన ఐక్యత కర్తవ్య బోధ ధైర్య సాహస మార్గంలో నడవడం ద్వారా నిజమైన దేశభక్తిని ప్రతి ఫలింప చేయగలమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కత్తుల జైపాల్,శిక్షణ కేంద్ర నిర్వాహకురాలు బోడ శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరమ్మ వర్ధంతి

# వేడుకలు. మండలం కాంగ్రెస్ పార్టీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం.ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/31 అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో దివంగత ప్రధాని అఖిలభారత కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి సందర్భంగా అశ్వాపురం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యాలయం (ఓరుగంటి వీరయ్య భవన్) నందు ఇందిరమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ ప్రధానిగా ఇందిరమ్మ సేవలు సేవలు వెలకట్టలేనివన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన నేత ఇందిరమ్మ అన్నారు. ఉక్కు మహిళగా ప్రపంచ దేశాలలో కీర్తించిన ఘనత తనకే దక్కుతుందని తెలిపారు. భారత జాతి గర్వించదగిన పాలన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బచ్చు వెంకటరమణ, తోట సత్యనారాయణ, బరాజు సంపత్, గాదె ప్రతాపరెడ్డి, గిద్దె నరసింహారావు, బూతం వెంకన్న, నేలపట్ల వీరారెడ్డి, భూక్యా కాళిదాసు, కోలా శశికాంత్ , కుంజా జాను, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో బాలిక అనుమానాస్పద మృతి





జగిత్యాల జిల్లా అక్టోబర్ 31 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మానవత్వం మంట కలిసింది కన్న తండ్రి సవతి తల్లి కలిసి మైనర్ బాలిక వయస్సు 15 సంవత్సరాలు గల సహస్ర ను హత్య చేసిన సిద్ధాంతం జిల్లాలో సంచలనం రేపింది మానవ సంబంధాలకు సమాజంలో ఏమాత్రం విలువ లేదని చెప్పడానికి ఈ ఘటన నిదర్శంగా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది ఎండపెల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వేనింక రవి జ్యోతి లకు 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వారి కాపురానికి గుర్తుగా కొడుకు. కూతురు ఉన్నారు కాల క్రమంలో 2017లో రవి భార్య జ్యోతి అప్పుడు ఉరివేసుకొని చనిపోయింది అనంతరం రవి సవిత అనే మరో మహిళను రెండో పెళ్లి చేసుకున్నాడు. తల్లి చనిపోయినప్పటి నుండి సహస్ర ను అమ్మమ్మ వాళ్ళింటికి కూడా పంపేవారు కాదు పైగా తండ్రి సవతి తల్లి బంధువులు కలిసి ఆమె ను నిరంతరం మానసికంగా వేధించే వారిని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో తండ్రి రవి సవతి తల్లి కలిసి హత్య చేసి ఉరివేసుకుని చనిపోమన్నట్లు చిత్రీకరిస్తున్నారని బంధువుల ఆరోపిస్తున్నారు.అప్పుడు తల్లి జ్యోతిని ఇప్పుడు కూతురు సహస్ర ని కూడా రవి అతని బంధువులు కలిసి హత్య చేసి చంపారని బంధువులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ సమాచారం అందుకున్న పోలీసులు మృతురాలు సహస్ర ఇంటికి వెళ్లి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# ఏఐటీయుసీ 106 వ ఆవిర్భావ దినోత్సవ

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ముందు ఏఐటియుసి జెండాను సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల శంకరయ్య ఆవిష్కరించారు.1920 అక్టోబర్ 31వ ముంబైనగరంలో వెట్టి చాకిరి విముక్తి కోసం18 గంటల పని దినానికి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కావాలని ఆనాడు లాలాలజపతిరాయ్ లాల్ బహదూర్ శాస్త్రి జవహర్లాల్ నెహ్రూ యూనియన్ ఆరోజు స్థాపించారుభారతదేశంలో ఏకైక యూనియన్ మొన్న గాని సంఘంగా అవతరించింది గత పది సంవత్సరాలలో ఇండియా ప్రభుత్వంలో ఆనాడు స్థాపించుకున్న 44 లేబర్ కోడ్లనుఇప్పుడున్న పాలకవర్గం నాలుగు లేబర్ కోడలు చేశారు చేశారు దానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని చౌటుప్పల్ పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రిని పెద్ద ఆసుపత్రిక ఏర్పాటు చేయాలనిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ సిపిఐ మున్సిపల్ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి ఎస్కే రెహమాన్ ఏఐటీయూసీమండల అధ్యక్షులు టంగుటూరు రాములు కొక్కు సైదులుయాదయ్య ఈశ్వర్ ఎర్ర యాదయ్య రోడ్డి నరసింహ మంకులు బద్రి యాదయ్య కొండే స్వామి రాచకొండ రాములు స్వామి మహేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో బిజెపి సునామీ!! ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న -డా.వెన్న ఈశ్వరప్ప





గండీడ్ అక్టోబర్ 31 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం లో భాగంగా బిజెపి అభ్యర్థి శ్రీ లంకాల దీపక్ రెడ్డి గారికి మద్దతుగా బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి ముదిరాజ్ సోదరులు, సోదరీమణులు బలంగా అండగా ఉన్నారని నిరూపించింది.ముఖ్య అతిథులుగా కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ ఎస్ పి సింగ్ బాగాల్ జీ జూబ్లీహిల్స్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ లంకాల దీపక్ రెడ్డి,ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి. ఆనంద్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ డా.వెన్న ఈశ్వరప్ప గారు,ఎన్.దివాకర్ గారు మరియు ముదిరాజ్ సంఘం నాయకులు అందె బాబయ్య, సదానంద్ ముదిరాజ్, జగదీష్ ముదిరాజ్, నగేష్ ముదిరాజ్, దీపిక ముదిరాజ్ తో పాటు ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళలు, బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దపులి నాగారం గ్రామంలో రోడ్డు ప్రమాదం

విచారణ చేపట్టిన మహేశ్వరం ఎస్సై ప్రసాద్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం దీనిపై మహేశ్వరం ఎస్సై మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. ఉదయం.. ఏడు గంటల నుండి 8 గంటల మధ్యలో.. ఆటో కారు ఢీకొనడం జరిగింది.. దీనిపై మహేశ్వరం ఎస్సై ప్రసాద్ విచారణ చేపట్టాడు.. పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు మాట్లాడుతూ.. అతివేగమే ప్రమాదానికి గురిచేసిందని.. గ్రామంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో.. వాహనదారులు స్పీడ్ గా వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది అదేవిధంగా. గ్రామంలో బస్ స్టాప్ దగ్గర.. మహేశ్వరం సైడ్ వెళ్లే.. దారిలో ఆటోలు పార్కు చేయడం జరుగుతుంది అదేవిధంగా శంషాబాద్ వెళ్లే రూటు మార్గాన.. ఆటోలు నిలబెట్టడంతో.. ప్రజలు బస్సు ఎక్కాలంటే.. వాటిని దాటుకొని ముందుకు రావాల్సిన పరిస్థితి వస్తుందని తెలియజేశారు.. అదే క్రమంలో.. వాహనదారులు స్పీడు వెళ్లేటప్పుడు. స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వలన కొంతమంది బైక్ నుండి కింద పడిపోవడం.. ఇలాంటి యాక్సిడెంట్లు గ్రామంలో ఎక్కువగా అవుతున్నాయని మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు తెలియజేయడం జరిగింది



# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు ఏమాత్రం సరికాదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి..ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్.ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదనిసుప్రీంకోర్టువ్యాఖ్యానించింది.విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది.తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛనుఅందరూగౌరవించాలి.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ఆకుల ఇంద్రాసేనారెడ్డిచౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్ )ఆదివారం రోజున మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం లోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలిపారు.ఉచిత వైద్య శిబిరం చౌటుప్పల్ మునిసిపల్ పరిధిలోని సాన్ జాన్ స్కూల్, లక్కారం నందు నిర్వహించబడును. ఉదయం 9 గంటల నుండి చూడబడును.50సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు, మీ ఫోన్ నెంబర్,గతంలో మీరు వాడుతున్న మందుల చిట్టి ని కూడా వెంట తీసుకురాగలరని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.



# మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ

ప్రజా గొంతుక ప్రతినిది / ఆత్మకూర్ (అక్టోబర్ 31) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఇటీవల మరణించిన కొనకటి చందర్ రావు, సామల లక్ష్మి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించాడు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాడు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల కారణాలను తెలుసుకున్నాడు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.పరామర్శ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం01నవంబర్2025

# ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులను ఆదుకోవాలి.



బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (అక్టోబర్ 31) : హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలోని ఆత్మకూరు,కామారం,తిరుమలగిరి మరియు పలు గ్రామాలలో మొంథా తుఫాన్ కారణంగా నీట మునిగిన నష్టపోయిన రైతన్నల వరి,పత్తి మరియు పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు తక్షణమే పసల్ బీమా ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసిన బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలకు వరి ,పత్తి నీటిలో మునిగి నష్టం జరిగింది కావున నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారు.ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా అయ్యాయి. రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని తెలిపారు. దానివల్ల నష్టపోయిన రైతులకి తక్షణ సాయం అందుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తెచ్చారు. దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు బూర దశరథం, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి,బూర రామనాథం, టెంకురాల రామారావు ,దూధాటి తిరుపతి, మాసంపెల్లి రాజేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి- కొత్తగూడెం జిల్లా, మణుగూరు

## మండలం గుండ్ల సింగారం గ్రామం ఎక్కడుంది.?



ఆదివాసీ హక్కుల పోరాట సమితి, “తుడుందెబ్బ”సూటి ప్రశ్న.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజాతంత్ర న్యూస్ అక్టోబర్/31 ఆ యొక్క గ్రామం పేరుతో ఇసుక సొసైటీ లు చేసుకొని ఆదివాసీ సమాజాన్ని , ఏజన్సీ చట్టాలను మోసం చేస్తూ ఇసుక సొసైటీ లు ఎలా చేస్తున్నారు.?దీని వెనుక కుట్ర దారులు, సూత్ర దారులు, కర్త, కర్మ, క్రియ లంబాడీ సామాజిక వర్గానికి చెందిన వారే.!దీనిపై ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, “తుడుందెబ్బ” డిమాండ్ చేస్తుంది.అల్లెం కోటి, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మణుగూరు మండలం గుండ్ల సింగారం అనే గ్రామం 20 సంవత్సరాల క్రితమే సింగరేణి ఓసి ల క్రింద తీసుకొని ల్యాండ్ లుసర్స్ క్రింద ప్యాకేజీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ రోజు గుండ్ల సింగారం పేరుతో ఊరు లేని చోట ఊరి పేరు చెప్పుకొంటూ కొన్ని వేల క్యూబిక్ మీటర్ల భారీ యంత్రాలతో ఇసుకను డంపింగ్ చేసినారు. దానికి టీ.జి. ఎండిసి ఏ రకంగా పర్మిషన్ ఇచ్చింది.1996 అమైండ్మెంట్ యాక్ట్ 2011 .పీసా” చట్టం ప్రకారంగా ఆ గ్రామాన్ని సందర్శించారా.! “పీసా” గ్రామ సభ పెట్టరా.! అని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, “తుడుందెబ్బ” ప్రశ్నిస్తుంది. ఇట్టి ఇసుక ర్యాంపు .పై అధికారులు ఏ రకంగా గుడ్డిగా సంతకం పెట్టారు.మైనింగ్ , డి ఎల్ సి, ఎమ్మార్వో , ఇరిగేషన్ రకరకాల డిపార్ట్మెంట్ అధికారులు ఎలా సంతకాలు చేసి పర్మిషన్ లు ఇచ్చారు. ఈ ఊరును మాకు చూపెట్టలని “తుడుందెబ్బ” డిమాండ్ చేస్తుంది. లేనిచో .సర్వే భవన్”నుండి మ్యాప్ లు తెప్పించి అధికారులపై హై కోర్టు లో కేసులు వేస్తామని తెలిపారు.

# హరీష్ రావును పరామర్శించిన గోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును ఆయన కుటుంబ సభ్యులను బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పరామర్శించారు శుక్రవారం హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం రాజేష్ రెడ్డి వేముల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ కాలేజీ విద్యార్థుల జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ




ప్రజా గొంతుక ప్రతినిధి/ నర్సంపేట/శాయంపేట (అక్టోబర్31) :నర్సంపేట పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం నర్సంపేట గవర్నమెంట్ జూనియర్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్)లో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు దేశ ఐక్యత, సమైక్యత కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.కళాశాల సీనియర్ లైబ్రేరియన్ ఎం. బాబు మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ సమైక్యతకు నాంది పలికారని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శనిగరపు సురేందర్ విద్యార్థులు సమాజ సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంగ్లీష్ లెక్చరర్ కన్యాకుమారి విద్యార్థుల్లో దేశభక్తి స్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దేశ సేవ తన ఊపిరిగా మెగా రక్తదాన శిబిరాని విజయవంతం చేసిన...ఎస్ఐ సంతోష్



ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం అమరవీరుల వారోత్సవాల సందర్భంగా. శుక్రవారం నేలకొండపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు... రక్తదానం చేసిన వారికి సహకరించిన వారికి.. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా విజయవంతం కావడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా.. నేలకొండపల్లి పోలీస్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం..




# జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిట్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 31 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని రన్ ఫర్ యూనిట్ (ఐక్యత పరుగు) కార్యక్రమం ఎస్సై ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. పోలీస్ సిబ్బంది, పాత్రికేయ మిత్రులు ,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు, , మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు గోవిందపల్లి అంబేద్కర్ విగ్రహం వరకు వరకు కొనసాగింది. సర్దార్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి. రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో, యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది. అని తెలిపారు ఈ యూనిట్ ఫర్ రన్ 2 కి మీ లో మొదటి స్థానం అభి చిల్వకోడూరు రెండవ స్థానం పడాల సుదర్శన్, మూడవ స్థానం జెడల రాము విజేతలుగా నిలిచారు.



# మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి: లక్ష్మారెడ్డి

ముస్లింలకు 200 కుట్టు మిషన్ల పంపిణీకాంగ్రెస్ ప్రభుత్వం,కెఎల్ఆర్ కి ధన్యవాదాలు: మైనార్టీ నేతలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో..ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలే కాకుండా అదనంగా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా 200 మంది ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మార్కెట్ కమిటీ ఇందిరమ్మ కమిటీలు,,ముస్లిం సోదరీమణులకు అందజేశారు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి లక్ష్మారెడ్డి కృషితో అన్ని వర్గాలకు మేలు, అభివృద్ధి జరుగుతుందని మైనార్టీ నేతలు అన్నారు. కుట్టు మిషన్లతో స్వయం ఉపాధి దొరికిందని మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, , టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది



# ఘనంగా ‘రన్ ఫర్ యూనిటీ’ కార్యక్రమం...

మనోహరాబాద్ 31అక్టోబర్(ప్రజా గొంతుక) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో పోలీసుల అధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ %- 2ఖ% రన్” కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవం,ఉక్కు మనిషి భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతులను పురస్కరించుకొని, మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ %- 2ఖ% రన్” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ 2%ఖ% రన్ కార్యక్రమం ఐటీసీ దండుపల్లి నుండి మండల కేంద్రం వరకు సాగింది. ఇందులో సుమారు 175 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ సుభాష్ గౌడ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను,దేశ ఐక్యతకు ఆయన చేసిన కృషిని వివరించారు.దేశభక్తి,సామరస్య భావాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామని వారు తెలిపారు.రన్ కార్యక్రమంలో పాల్గొన్నవారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఐటీసీ ఉద్యోగులు,విద్యార్థులు,స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# గుమ్మడవెల్లి గ్రామంలో సర్దార్

## వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో.. గ్రామ శాఖ అధ్యక్షుడు ఏకుల మల్లేష్, మాట్లాడుతూ...దేశభక్తి అనేది మాటల్లో కాదు పనిలో కనిపించాలి.సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితమే దానికి నిదర్శనం.ఆయన ఒక సాధారణ న్యాయవాది నుండి దేశాన్ని ఏకం చేసిన “ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా”గా నిలిచారు.భారత స్వాతంత్ర్యానంతరం, అనేక 562 సంస్థానాలను ఒక్క తాటిపైకి తెచ్చి “ఏక భారత్ %-% శ్రేష్ఠ భారత్” అనే ఆలోచనకు రూపం ఇచ్చిన మహానాయకుడు.పటేల్ దృఢ సంకల్పం, ధైర్యం, నాయకత్వం ఈరోజు కూడా ప్రతి యువకునికి ఆదర్శం.ఆయన మనకు నేర్పినది .మనలో ఐక్యత ఉంటే ఎవరూ మనల్ని విభజించలేరు.స్వార్థం, కులం, మతం అనే గోడలు మనల్ని విడగొడతాయి.కానీ దేశం పట్ల ఉన్న ప్రేమ, కర్తవ్యభావం మనల్ని మళ్లీ కలుపుతాయి. పటేల్ చెప్పినట్టే దేశం ముందుండాలి, మనం తరువాత. అదే నిజమైన దేశభక్తి.ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ఒక అడుగు వేస్తే, అదే సర్దార్ పటేల్‌కు నిజమైన ఘన నివాళి.మన హృదయంలో “ఐక్యత” అనే విత్తనం నాటుదాం%ొ%మన ఆచరణలో “ధైర్యం” అనే వృక్షం పెంచుదాం%ొ%మన దేశం ఎప్పటికీ వికసిస్తూనే ఉంటుంది అని తెలియజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో.. బూత్ అధ్యక్షులు తళ్ల విష్ణు గౌడ్, యాదగిరి పూలముని కుమార్ కామటి నరసింహ యాదగిరి పాల్గొనడం జరిగింది

# మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో పెద్దవూర,పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన...జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:31 పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలిమిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో పెద్దవూర పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి యస్.ఐని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి సాధారణంగా ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు అడిగి మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ పోలీసు అధికారులు ఆయా గ్రామాలకు ప్రతి రోజు సందర్శించి నేర నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేపట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ దొంగతనాల నివారకు స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, సిఐ శ్రీను నాయక్ పెద్దవూర యస్ఐ ప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 31)సూర్యాపేట: మాజీ ఉప ప్రధాని,సర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాసర బాధ రోడ్ లోని అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ డి,మదనా చారి, ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయటంలో ఆయన కీలక భూమిక పోషించారని అన్నారు. దేశ ప్రజలందరు ఐక్యంగా ఉండాలని కోరారు. విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఈశ్వర్, సరిత ,గీత, హేమలత, తేజశ్రీ, కాంతమ్మ, , పార్వతి ,సమత, విద్యార్థిని, విద్యార్థులు స్వరూప తదితరులు పాల్గొన్నారు

# మెంథా తుపాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేలు ఇవ్వాలి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల. కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిథులుగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులురావులపల్లిరాంప్రసాద్.మానెరామకృష్ణఈసందర్భంగా వారు మాట్లాడుతూ.రాష్ట్రంలో మెంథా తుపాన్ ప్రభావంకారణంగా నష్టపోయిన ప్రతి రైతుకుఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఇచ్చిన 6 గ్యారంటీలు,హామీలునెరవేర్చలేదని.కాంగ్రేస్ పార్టీఅధికారంలోకి వచ్చి 23 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు. ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు వృద్దులకు అధికారంలోకి రాగానే 4000 పెన్షన్ చేస్తాం అన్నారు.కానీ కేసీఆర్ ఇచ్చిన 2000 మాత్రమే ఇస్తున్నారు.దివ్యాంగులకు పెంచుతామన్న 6000 పెన్షన్న్ రైతు భరోసా 15,000 రైతులకు,రుణమాఫీ 2,00,000 ల బోనస్ ప్రతి ఎకరాకు ఇవ్వలేదు. ఉపాధి హామీ కూలీలకు, ఆటో డ్రైవర్లకు సంవత్సరంకు 12,000, అని, విద్యార్థులకు 2 లక్షల ఉద్యోగాలు, 23 నెలలుగా ఇవ్వని నిరుద్యోగ భృతి ఏది ఇప్పటి వరకు పెళ్లిళ్లు అయినా ఆడబిడ్డలకు తులం బంగారం, ఇవ్వలేదు.అమలు కానీ హామీలిచ్చి ప్రజల్ని మోసం చేశారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు వెంటనే అమలు చేయాలని నాడు కేసీఆర్ హయాంలో సాగునీరు,24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, అనేక రైతు సంక్షేమ పథకాలతో అగ్రికల్చర్‌లో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిచింది అని అన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్.పంజా రాజు.కాకి అనిల్.తడికల బుల్లేబ్బాయి.గోరింట్ల గోరింట్ల వెంకటేశ్వరరావు.అంబోజీ సతీష్ గాదంశెట్టి కిషోర్.సృజన్ సాయి. తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీకగా ఓదెలలో యువత దూసుకెళ్లిన

# “2కె రన్ ఫర్ యూనిటీ”



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశ ఐక్యతకు ప్రతీకగా శుక్రవారం ఉదయం ఓదెల గ్రామంలో “రన్ ఫర్ యూనిటీ%-%2కె రన్” కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా హాజరైన సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, “భారతదేశ ఏకీకరణకు మార్గదర్శకుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వం వల్లే 562 రాచరిక రాష్ట్రాలు భారత యూనియన్‌లో విలీనమయ్యాయి. ఆయన సేవలు దేశ చరిత్రలో అక్షరాలా సువర్ణపుటల్లో నిలిచిపోయాయి. యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ నిర్మాణంలో తమ పాత్రను పోషించాలి,” అన్నారు. సీఐ సుబ్బారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, “గంజాయి, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. క్రమశిక్షణ, దేశభక్తి, ఐక్యత మనసులో నాటుకోవాలి. క్రీడా కార్యక్రమాలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాలు ఐక్యతా స్ఫూర్తిని పెంచుతాయి,” అని సూచించారు.ఈ సందర్భంగా శాంతి పావురం ఎగరవేయడంతో రన్ ప్రారంభమైంది. పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 200 మంది యువకులు ఉత్సాహంగా పరుగులో పాల్గొని ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబించారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం సందర్భంగా “వన్ ఇండియా%-%వన్ నేషన్” నినాదాలతో యువత ప్రతిధ్వనించారు. గ్రామ ప్రజల, విద్యార్థుల, పోలీసు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. చివరగా ఎస్సై దికొండ రమేష్ పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి

# ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి 41వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిడం



జరిగింది,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకట య్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని ఉక్కుమహిళ శ్రీమతి ఇందిరా గాంధీ గరీబ్ హటావో నినాదం తో హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు కూడు గూడు కల్పించి భూములు ఇచ్చి పేదరిక నిర్మూలన కోసం కృషి చేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఇందిరమ్మ ది అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొనీ అంజయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మునిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురవి నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు,



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 31) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు దుదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కుమనిషి తొలి ప్రధాని, తొలి హెూం మంత్రిగా విశేష సేవలు అందించారని అలాగే భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా,దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. రైతుల హక్కులు మరియు పౌర హక్కుల కోసం పోరాడారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిందం రవి, రఫీ,వరదరాజు, కటయ్య, రాజేందర్, సదయ్య, బాసని రవి ,మార్కండేయ, చిరంజీవి, రంగు బాబు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 01 నవంబర్ 2025



# సీఎం సహాయ నిధి పేదలకు ఆసరా : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 31 (ప్రజాగొంతుక) : ప్రజల క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన సుజాతకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి, ఎల్ఓసి ద్వారా మంజూరైన రూ.2,70,000 ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరు చెక్కును ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, బ్రిక్ శ్రీనివాస్, గోపాల్, లింగం, సత్యనారాయణ, సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకుంటున్న జబ్బార్ గూడా స్కూల్ టీచర్స్

బీహార్ పిల్లలను బడిలో చేర్పించిన స్కూల్ యజమాన్యం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండలంలోని జబ్బర్ గూడ గ్రామంలో.. ప్రైమరీ స్కూల్ యజమాన్యం మాట్లాడుతూ.. బీహార్ రాష్ట్రానికి చెందిన పిల్లలు.. కోళ్ల ఫారంలో పనిచేయడం చూసి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి స్కూలుకు పంపించాలని కోరడం జరిగింది. వాళ్లు పంపించకపోవడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన యజమాన్యం. వెంటనే స్పందించి అధికారులు పిల్లలని స్కూల్లో జాయిన్ చేయించి.. వారికి ప్రత్యేకంగా ఒక ఆటోని ఏర్పాటు చేసి రోజు వచ్చి పోయే విధంగా ఏర్పాటు చేసినందుకు.. స్కూల్ యజమాన్యం పై అధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు విషయం తెలుసుకున్న జబ్బర్ గూడ గ్రామస్తులు స్కూల్ యజమాని అని అభినందించడం జరిగింది

# పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

## మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం సరంపేట గ్రామ వాస్తవ్యులు రావుల సతీష్ గారి కూతురు నియాన్ని పుట్టినరోజు వేడుకలు తుర్కయంజాల్ జె.వి. కన్వెన్షన్ హాల్ నందు కుటుంబ సభ్యులు బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి పుట్టినరోజు కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ గారు హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. వారితోపాటు బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ గారు, వర్గాల వెంకటేష్ గారు , రావుల గిరి గౌడ్, రావుల సతీష్ కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.







# జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి

శేరిలింగంపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజాగొంతుక) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో షేక్‌పేట్ డివిజన్‌లోని ఓయూ కాలనీ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్, శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్‌పేట్ డివిజన్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసా నిచ్చిన పార్టీ బీజేపీ అయితే, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. నవంబర్ 11న జరగబోయే ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ, 1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి శ్రీ లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్, అనిల్ గౌడ్, స్వామి గౌడ్, నరేందర్ యాదవ్, నరసింహరాజు, వరలక్ష్మి, ధీరజ్, అన్సారీ, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారామ్, బబ్లూ సింగ్, గణేష్ ముదిరాజ్, విజయ్, మహేష్, స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా “రన్ ఫర్ యూనిటీ”

– జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్. ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి తోడ్పడాలిసర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని, దేశ ఐక్యత సమగ్రతకు ప్రతీకగా నిలిచిన “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా జమ్మికుంట పట్టణ పోలీసు విభాగం సిఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ “రన్ ఫర్ యూనిటీ” ఉదయం 6: 30ని,, జమ్మికుంట పోలీస్ స్టేషన్ వద్ద జెండా ఊపి ప్రారంభమై, కృషి విజ్ఞాన్ కేంద్రం వరకు సుమారు 2 కిలోమీటర్ల దూరం పరుగు పరుగున కొనసాగనుంది. దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలు,యువత, విద్యార్థులు, ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం సీఐ మాట్లాడుతూ...దేశ నిర్మాణంలో ఐక్యత అత్యవసరమని, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహానేతలు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఐక్యతా భావనను మరింత బలపరచాలని, దేశప్రేమను నింపే స్ఫూర్తిదాయక సందర్భంగా మలచాలని సిఐ రామకృష్ణ గౌడ్ వ్యక్తం చేశారు.



# ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో ఆకస్మిక పర్యటించిన కలెక్టర్ కోయశ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శుక్రవారం ఆయన ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాలు, ఓదెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ లను తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ఓదెల మండలంలో పెండింగ్‌లో ఉన్న 105 ఇందిరమ్మ ఇండ్ల పనులను తక్షణమే ప్రారంభించి బేస్‌మెంట్ దశకు తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులు పెట్టుబడి పెట్టలేని స్థితిలో ఉంటే మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాల రూపంలో సహాయం అందించాలన్నారు. నిర్మాణానికి ఇసుక లేదా ఇతర సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మంజూరైన 134 ఇందిరమ్మ ఇండ్లలో 110 పనులు ప్రారంభమయ్యాయని, మిగిలినవి త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి పోర్టల్, మీ సేవ ద్వారా వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఓదెల పీహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్ రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. కేజీబీవీ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కలెక్టర్ వనజ, ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో తిరుపతి, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వరరావు, ఎంపీడీవో రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వాలతో యాదవుల్లో చైతన్యం తీసుకోస్తాం





జగిత్యాల జిల్లా అక్టోబర్ 31 ప్రజా గొంతుక న్యూస్ ప్రమాద వసాత్తు మరణించిన గొర్ల కాపారులకు ప్రభుత్వం 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి 5 లక్షల రూపాయలు చనిపోయిన బాధిత కుటుంబానికి అందించి ఆదుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇశ్రాజ్ పల్లి గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనలో నిర్వహించారు.. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు,మోతుకు మహేష్ యాదవ్,జంగ జలందర్ యాదవ్, ఎక్కల్ దేవి లక్ష్మన్ యాదవ్, లాలీ చావుల రాం చరణ్ యాదవ్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారుఅనంతరం ఇశ్రాజ్ పల్లి గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో.. ఇశ్రాజ్ పల్లి గ్రామ యాదవ సంఘ పెద్దమనుషులు శ్రీరాముల కొమురయ్య, శ్రీరాముల మల్లేష్, అంకం పర్వతాలు,మొసలి లచ్చయ్య, మొసలి కొమురయ్య, అంబటి కొముయ్య, శ్రీ రాముల హరీష్, అంకం మునిందర్, సంకటి గంగమల్లు, పెరవేణి ఓదెలు, ఊరుపుల లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు..



## రన్ ఫర్ యూనిటీ దేశ ఐక్యతకు ప్రతీకగా

# మణుగూరులో రన్ నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 31:-దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మణుగూరులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సురక్ష బస్టాండ్ వద్ద నుండి ప్రారంభమైన ఈ రన్, అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని దేశ ఐక్యతకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, “రన్ ఫర్ యూనిటీ ద్వారా దేశ ఐక్యత, సోదరభావం, సమగ్రతకు సంకేతంగా నిలుస్తోంది. యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో భాగస్వాములై ముందుకు సాగాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, మణుగూరు సీఐ నాగబాబు, ఎస్సై నగేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్, మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి . ఎక్సైజ్ స్టాఫ్. అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహణ

జగిత్యాల జిల్లా అక్టోబర్ 31 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భం గా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పి ,పోలీస్ అదికారులు పూలమాల వేసి నివాళు లు అర్పించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ ని పురస్కరించుకుని ఎస్పీ ఆద్వర్యంలో రాష్ట్రియ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ ప్రతిజ్ఞాలో భాగంగా మన దేశం యొక్క ఐక్యతను, సమగ్రతను మరియు భద్రత ను కాపాడటానికి నన్ను నేను అంకితం చేస్తున్నానని మరియు నా తోటి ప్రజల్లోకి ఈ సందేశాన్ని పంపియటానికి నా వంతు కృషి చేస్తున్నానని ప్రమాణం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాకుండా, భారత సమగ్రతకు పునాదులు వేసిన మహానాయకుడు అని పటేల్ యొక్క దూరదృష్టి మరియు చర్యల ద్వారా దేశ ఐక్యత సాద్యమైందని ఈ ఐక్యత స్ఫూర్తి తో మన దేశం యొక్క అంతర్గత భద్రత ను కాపాడటానికి మన వంతు భాద్యతను నిర్వహించాలని అన్నారు. జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు.ఈ యొక్క కార్యక్రమం లో డిఎస్పి లు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చందర్,రాములు మరియు సి.ఐ లు ఎస్.ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బోనకల్ యూనిట్



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ శ్రీమతి నిళిని శ్రీ అధ్యక్షతన సర్దార్ వల్లభాయ్ పటేల్ జైయతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమే విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత దేశ భూభాగంలో 565 సంస్థానాలు స్వతంత్రంగా ఉండేవి వాటిల్లో హైదరాబాద్సంస్థానం విలీనం కాకుండా మొండికేసిన రాజ్యాల్లో ఒకటి.1948 లో ఆపరేషన్ పోలో పేరుతో సకాలంలో తీసుకున్నా నిర్ణయంతో పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానమును సంస్థానము నిజాం పాలన నుంచి విముక్తి కలిగించింది.ఈ నిర్ణయం కారణంగానే భారత దేశ సమైక్యత సాధ్యమైంది వ్యక్తిగత ప్రాంతీయ ప్రయోజనాల కంటే, దేశ సమైక్యత, సమగ్రతే గొప్ప పని చాటచెప్పిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దర్శనీకత , అంచలమైన దేశభక్తి మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. సర్దార్ ఉక్కు పట్టుదలతో ఒక దేశాన్ని నిర్మించారు చరిత్ర దీన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది, ఆయనను నవభారత నిర్మాతగా సంఘటిత కర్తగా కీర్తిస్తుంది. ఆధునిక ప్రజాస్వామ్య భారతదేశానికి పునాదులు వేయడానికి పటేల్ అవిశ్వాంతంగా కృషి చేశారు వ్యక్తిగత అభిప్రాయాలకన్నా దేశ సమైక్యత స్థిరత్వమే తనకు ముఖ్యమని ఆయన ఆచార్యులు చూపించారు. భారత ప్రభుత్వం గుజరాత్ లోని నర్మదా నది ఒడ్డున సర్దార్ సరోవరం డ్యాం ఎదురుగా నిర్మించిన ఐక్యత విగ్రహం ఆయన కీర్తిని ప్రపంచాన్ని చాటి చెబుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహం 182 మీటర్ల ఎత్తులో నిర్మించడం జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ అతని జీవితం యువతరానికి స్ఫూర్తిదాయకం సర్దార్ మరియు ఉక్కుమనిషి అనే బిరుదులు ప్రజలు ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఏ. మోహన్ మరియు అధ్యాపకులు జోనాతాన్ బాబు రాజేంద్ర కుమార్ పద్మావతి రామకృష్ణ రమేష్ రాజేందర్ ఏ ఎం కృష్ణ యు డి సి మదర్ సాహెబ్ ఎల్ డి సి జస్వంత్ రికార్డర్ అసిస్టెంట్ బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# మర్రిగూడ లోమాజీ ప్రధానమంత్రిఇందిరాగాంధీ వర్ధంతి .

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటయోధురాలు, దేశ మహిళా శక్తికి ప్రతీక నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన భారతదేశ తొలి మహిళా మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండలం కేంద్రంలో చౌరస్తాలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి మర్రిగూడ మండల నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఆ మహనీయురాలికి ఘనంగా నివాళిలు అర్పించడం జరిగింది...ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మేకల జగన్ మోహన్ రెడ్డి, మరియు మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెందు నర్సింహా రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడాల ఆల్వాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, మాజీ సర్పంచ్లు నున్సవత్ బిచ్యనాయక్,గ్రామశాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, కొడాలా వెంకటరెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి,సిలువేరు యాదయ్య,నక్క తిరుపతయ్య,జిల్లా శంకర్,మాధగోని శ్రీనివాస్,సలోవోజు బిక్షమాచారి,సిర్పంగి శ్రీనివాస్,గొట్టిముక్కల ప్రకాష్,గ్యార వెంకటేష్,రమావత్ శ్రీను నాయక్,దామెర సత్తయ్య,రెవెల్లి అంజయ్య,బడేటి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సైనికులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక వర్గానికి శుభాకాంక్షలు



ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ. దత్తు నాయక్ ( ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:)ం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మంకల్ పారిశ్రామిక ప్రాంతంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ.దత్తు నాయక్ మాట్లాడుతూ:-1920 అక్టోబర్ 31న బాంబే నగరంలో లాలా లజపతిరాయ్,బిపిన్ చంద్రపాల్,నారాయణ మల్హర్,జోషి, దివాన్ చవాన్ లాల్, జోసఫ్,బాప్టిస్ట్ తదితరుల నాయకత్వంలో ఏఐటీయూసీ స్థాపించబడిందని చెప్పారు.అప్పటి నుండి ఇప్పటివరకు దేశ స్వాతంత్ర్య సమరాల్లోనూ,కార్మిక హక్కుల సాధనలోనూ ఏఐటీయూసీ ముఖ్య పాత్ర పోషించిందని పేర్కొన్నారు.కార్మిక వర్గ హక్కుల సాధన కోసం 106 సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు సాగిస్తూ,శ్రామికుల న్యాయ హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. రోజుకు 20 గంటల పని సమయాన్ని 8 గంటలకు తగ్గించడం,వారానికి ఒక రోజు సెలవు ప్రకటించడం వంటి హక్కులు ఏఐటీయూసీ ఉద్యమాల ఫలితమని గుర్తుచేశారు.అమెరికా చికాగో నగరంలో కార్మికులు చిందించిన ఎర్ర రక్తమే ఈ ఎర్ర జెండాకు ప్రతీక అని,ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే పిలుపు మనకు మార్గదర్శకమని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా మళ్లిస్తున్న పాలకులు కార్మిక హక్కులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని,ఈ పరిస్థితుల్లో ప్రతి కార్మికుడు హక్కుల పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్మికుల భద్రత, సామాజిక న్యాయం,అసంఘటిత రంగ కార్మికుల రక్షణ కోసం కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఏకతాటిపై ఉద్యమ బాటలో సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు పి. దేవేందర్ గౌడ్, వైట్ క్లిప్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. యాదగిరి, బ్రహ్మాచారి, శివ నరసింహ, సాయి కిషోర్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓదెల కస్తూర్బా పాఠశాలలో జడ్జి ఆకస్మిక తనిఖీ కాంట్రాక్టర్‌పై ఆగ్రహం

మౌలిక వసతుల లోపాలతో విద్యార్థినులు ఆవేదన ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అదనపు గదుల నిర్మాణంలో కాంట్రాక్టర్ అలసత్వం వహిస్తున్నారని సమాచారం అందడంతో ఓదెల జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ శుక్రవారం ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, నిర్మాణ పనుల ప్రగతిని ఆరా తీశారు. విద్యార్థినులతో మాట్లాడుతూ మౌలిక వసతులు, భోజన వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు మాట్లాడుతూ,, "చదువుకునే సరైన క్లాస్‌రూములు లేక ఇబ్బంది పడుతున్నాం, రాత్రివేళ క్లాస్‌రూముల టేబుళ్లు బయటకు తీసి నేలపై నిద్రిస్తున్నాం, పైకప్పు నుండి నీరు జారిపడుతుంది" అని వేదన వ్యక్తం చేశారు. దీనిపై న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, నిర్మాణ పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించిన గుత్తేదారిపై ఇంజనీర్లను ప్రశ్నించారు.ఇంజనీర్లు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి వచ్చే వారంలోగా పనులు పూర్తి చేయాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలో విద్యుత్ సదుపాయాలు, క్లాస్‌రూమ్ సౌకర్యాలు తక్షణమే మెరుగుపరచాలని సూచించారు. ఈ సందర్శనలో స్థానిక ఎస్సై దీకొండ రమేష్, కేజీబీవీ ఎస్ఓ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం ఏసీపీ చేతన్







తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక అక్టోబర్ 31పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జనగాం నెహ్రూ పార్క్ సమీపంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో ఏసీపీ పండరి చేతన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ చేతన్ మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం. ప్రాణాలను కాపాడే పవిత్రమైన సేవ ఇది. యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలి" అని పిలుపునిచ్చారు.అమరులైన పోలీసులకు నివాళిగా నిర్వహించిన ఈ శిబిరంలో, సిఐ అబ్బయ్య, ఎస్సై శ్రీదేవి సూచనలతో రెయిన్బో యూత్ సభ్యులు హరి ప్రసాద్, మధు మండల కేంద్రానికి చెందిన పలువురు రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటారు.రక్తదానం చేసిన వారిని సిఐ అబ్బయ్య ప్రత్యేకంగా అభినందిస్తూ, "సమాజానికి అవసరమైన సమయంలో ముందుకొచ్చి రక్తదానం చేయడం మనిషి ధర్మం" అని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం రక్తదానము చేసిన వారికి గుర్తుగా సర్టిఫికెట్లు, శక్తివంతమైన పండ్లను అందజేసి వారిని ప్రోత్సహించారు.కార్యక్రమంలో తరిగొప్పుల ఎస్సై గుగులోత్ శ్రీదేవి, నర్మెట ఎస్సై నాగేష్, కానిస్టేబుల్ కనుక రాజు తదితరులు పాల్గొన్నారు.



# శివన్నగూడ గ్రామంలో

అనారోగ్యంతో మరణించిన ఐతరాజు యాదమ్మ (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రంలోని శివన్నగూడ గ్రామంలోమహమ్మద్ ఫాతిమా జందార్‌లి కుటుంబాలను పరామర్శించి ప్రతి కుటుంబానికి 10000 పది వేలు చొప్పున రెండు కుటుంబాలకు 20000 వేలు హార్దిక సహాయాన్ని అందించిన శివన్నగూడ శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థానం చైర్మన్ శ్రీ రాపోలు యాదగిరి గారులిఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు ,శ్రీ చిట్యాల రంగారెడ్డి గారు మరియు శ్రీ ముడిగ నరసింహ యాదవ్ గారుశ్రీ మోర నరసింహ ముదిరాజ్ గారుమాజీ వార్డ్ మెంబర్ వాయిల్ల సోమయ్య గారుగ్రామస్తులు ఇరాగదిండ్ల సత్తయ్య, బొమ్మగాని మహేష్ , సంకబుడ్డి రమేష్, పంగ యాదయ్య గబ్బర్ సింగ్,యాదయ్య, వెంకటయ్య ,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి

– జిల్లా ట్రాఫిక్ ఇంచార్జ్ సతీష్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నేడు సాయంకాలం డ్రంకింగ్ డ్రై నిర్వహిస్తూ..ప్రతి ఒకరు వాహనం నడుపుతున్నప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు ఉండాలి అన్నారు. తాగి బండ్లను నడపరాదు అలాగే వాహనానికి సంబంధించినపత్రలు,హెల్మెట్,ఇన్సూరెన్స్, నంబర్ ప్లేట్,ఇవన్నీ కంపల్సరీ ఉండా లని ఆయన అన్నారు. మరియు మైన ర్లకు పండ్లు ఇవ్వకూడదు అన్నారు. ఇవన్నీ ప్రతి ఒక్కరు పాటించాల్సిందే, లేనియెడల తప్పకుండా చర్యలు తీసుకోబడును, అలాగే వాహనదారులు ప్రతి ఒక్కరూ కూడా సురక్షితంగా.. నడుపుతూ మీ రక్షణతో పాటు ఇతరులకు కూడా రక్షణ కల్పించే అవగాహన ప్రతి ఒకరు తీసుకురావాలి అని ఆయన గుర్తు చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం01నవంబర్2025



## మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరమ్మ వర్ధంతి

# వేడుకలు మొండికుంటకాంగ్రెస్ పార్టీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/31లోని మొండికుంట ప్రధాని భారతరత్న - స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ నేమాజీ ఎంపీటీసీ కమటం నరేష్ కాంగ్రెస్ భవన్లో మహిళ తొలి ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు. ఘన నివాళులు..పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు..అశ్వాపురం: మొండికుంట కాంగ్రెస్ భవన్లో మహిళా తొలి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి నాయకులు చిట్యాల సత్యనారాయణ,సురకంటి గంగారెడ్డిలు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ నేపథ్యంలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ దేశ సమైక్యత సమానత్వం అభివృద్ధి సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ప్రపంచ దేశాలలో గొప్ప పేరు తెచ్చుకున్న నాయకురాలు 1971లో పాకిస్తాన్ దేశాన్ని రెండు భాగాలుగా చేసి శత్రువు యొక్క బలాన్ని బలహీనపరిచిన నాయకురాలు నేటి పాలకులు ఇందిరా గాంధీనే అని నేటి పాలకులు ఆమెని ఆదర్శంగా తీసుకొని పాలన చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కొండబత్తుల ఉపేందర్,కందిమళ్ల రామిరెడ్డి,గుత్తికొండ పాములు,పులసాని రామిరెడ్డి,కొప్పుల శ్రీనివాసరెడ్డి,తోట నాగయ్య,నర్సయ్య,పర్వత నరేష్,శ్యామకూరి శంకరయ్య,సురకంటి గంగారెడ్డి,అదిదేలా ప్రతాపరెడ్డి,ముస్కు వీరారెడ్డి,కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు




# నూతన ఎమ్మార్వో గా భగవాన్ రెడ్డి

ప్రజా గొంతుక అక్టోబర్ 31 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండల నూతన తాసిల్దార్ గా భగవాన్ రెడ్డి.శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వో కు కార్యాలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.



## మెంధా తుఫాన్‌తో పంట నష్టం రైతుల కన్నీరు

# తుడవాలని బీజేపీ నేతల డిమాండ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మెంధా తుఫాన్ ప్రభావంతో ఓదెల మండలంలోని అనేక గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి, రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి, స్థానిక బీజేపీ నాయకులతో కలిసి రైతులను పరామర్శించారు. తుఫాన్ కారణంగా నేలమట్టమైన పంటలు, మార్కెట్ యార్డుల్లో తడిసిన ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, పంటలు చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాలతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవడం రాష్ట్ర ప్రభుత్వ ధర్మమని, ఎకరాకు పంట దిగుబడిని పరిగణనలోకి తీసుకుని కనీస మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల పంట నష్టపోయిన రైతులు భీమా సాయం కోల్పోతున్నారని విమర్శించారు. వెంటనే భీమా పథకాన్ని రాష్ట్రంలో పునరుద్ధరించి, పంట నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

# దేశ ఐక్యతకు ప్రతీకగా చర్ల మండలం లో దూసుకెళ్లిన “2కె రన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంఉ క్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిసందర్భంగా దేశ ఐక్యతకు ప్రతీకగా శుక్రవారం ఉదయం చర్ల మండలంలో “రన్ ఫర్ యూనిటీ%-%2కె రన్” కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. చర్ల మండల పోలీస్ స్టేషన్ చర్ల సిఐ రాజు వర్మ, ఎస్ఐలు నర్సిరెడ్డి,కేశవ్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం నిర్వహించిన 2 రన్ లో పాల్గొన్న పోలీస్ శాఖ సిబ్బంది, చర్ల యువత,మండల ప్రజలు, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు.ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిఐ రాజు వర్మ, మాట్లాడుతూ,“భారతదేశ ఏకీకరణకు మార్గదర్శకుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వం వల్లే 562 రాచరిక రాష్ట్రాలు భారత యూనియన్‌లో విలీనమయ్యాయి. ఆయన సేవలు దేశ చరిత్రలో అక్షరాలా సువర్ణపుటల్లో నిలిచిపోయాయి. యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ నిర్మాణంలో తమ పాత్రను పోషించాలి.యువతను ఉద్దేశించి మాట్లాడుతూ,“గంజాయి, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. క్రమశిక్షణ,దేశభక్తి, ఐక్యత మనసులో నాటుకోవాలి.క్రీడా కార్యక్రమాలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాలు ఐక్యతా స్ఫూర్తిని పెంచుతాయి,అని సూచించారు.పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 200 మంది యువకులు ఉత్సాహంగా పరుగులో పాల్గొని ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబించారు. ఈకార్యక్రమం సందర్భంగా “వన్ ఇండియా%-%వన్ నేషన్” నినాదాలతో యువత ప్రతిధ్వనించారు. గ్రామ ప్రజల, విద్యార్థుల, పోలీసు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.చివరగా సిఐ రాజు వర్మ, టూ కే రన్ లో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.






# నూతన ఎంపీడీవోని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



జగిత్యాల జిల్లా అక్టోబర్ 31 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో ప్రేమ సాగర్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.ఎంపీడీవోను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మండల అభివృద్ధి కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని నాయకులు తెలిపారు.

# యువకుడు గడ్డిమందు తాగి మృతి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అయిలు రవి (25) గడ్డిమందు తాగి మృతిచెందాడు. వివరాల ప్రకారం, రవి తండ్రి అయిలు శ్రీనివాస్ మూడేళ్ల క్రితం మృతి చెందడంతో మానసిక ఆవేదనకు గురైన రవి మద్యానికి బానిసయ్యాడు. తల్లిదండ్రుల వృత్తి కూలిపని కాగా, తల్లి అయిలు చంద్రకళ తన ఇద్దరు కుమారులతో జీవనం సాగిస్తోంది. అక్టోబర్ 23న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం సేవించి, అనంతరం గడ్డిమందు తాగాడు. తల్లికి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేయడంతో బంధువుల సహాయంతో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి కరీంనగర్ ఏపెక్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తల్లి చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై దీకొండ రమేష్ దర్యాప్తు చేస్తున్నారు.

# అకాల వర్షానికి నేల పాలైన బొప్పాయి తోట



కేశంపేట, అక్టోబర్ 31(ప్రజా గొంతుక)మొంథ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రైతుల కష్టానికి నీరుపోసాయి. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన రైతు పంది రామ్‌రెడ్డి నాలుగు ఎకరాలలో సాగు చేసిన బొప్పాయి పంట అకాల వర్షానికి తీవ్రంగా దెబ్బతింది.పూత దశలో ఉన్న బొప్పాయి మొక్కలు వర్షపు గాలులకు నేలమట్టమైపోవడంతో పంట మొత్తం నాశనం అయినట్లు రైతు తెలిపారు. లక్షల రూపాయల వ్యయంతో సాగు చేసిన పంట, కోత దశకు దగ్గరగా ఉండగా వర్షం వల్ల అన్ని కృషులు వృథా అయ్యాయని ఆయన వేదన వ్యక్తం చేశారు.రామ్‌రెడ్డి మాట్లాడుతూ, “మేము అప్పులు తీసుకొని పంట సాగు చేశాం. ఇప్పుడు పంట పూర్తిగా నాశనం అయింది. ప్రభుత్వం తక్షణ సాయం చేయాలి. పంట నష్టం అంచనా వేసి పరిహారం అందించాలి” అని విన్నవించారు.స్థానికుల అభిప్రాయం మండలంలో పలువురు రైతుల పంటలు కూడా వర్షాల వల్ల నష్టపోయాయని గ్రామస్థులు పేర్కొన్నారు. అధికారులు తక్షణమే రైతు భాధను గమనించి సహాయం చేయాలని వారు కోరుతున్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీకగా చర్ల మండలం లో దూసుకెళ్లిన “2కె రన్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంఉ క్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిసందర్భంగా దేశ ఐక్యతకు ప్రతీకగా శుక్రవారం ఉదయం చర్ల మండలంలో “రన్ ఫర్ యూనిటీ%-%2కె రన్” కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.చర్ల మండల పోలీస్ స్టేషన్ చర్ల సిఐ రాజు వర్మ, ఎస్ఐలు నర్సిరెడ్డి,కేశవ్ ఆధ్వర్యంలో ఈ నిర్వహించిన 2కె రన్ లో పాల్గొన్న పోలీస్ శాఖ సిబ్బంది, చర్ల యువత,మండల ప్రజలు, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు.ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిఐ రాజు వర్మ, మాట్లాడుతూ,“భారతదేశ ఏకీకరణకు మార్గదర్శకుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వం వల్లే 562 రాచరిక రాష్ట్రాలు భారత యూనియన్‌లో విలీనమయ్యాయి. ఆయన సేవలు దేశ చరిత్రలో అక్షరాలా సువర్ణపుటల్లో నిలిచిపోయాయి. యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ నిర్మాణంలో తమ పాత్రను పోషించాలి.యువతను ఉద్దేశించి మాట్లాడుతూ,“గంజాయి, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. క్రమశిక్షణ,దేశభక్తి, ఐక్యత మనసులో నాటుకోవాలి.క్రీడా కార్యక్రమాలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాలు ఐక్యతా స్ఫూర్తిని పెంచుతాయి,అని సూచించారు.పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 200 మంది యువకులు ఉత్సాహంగా పరుగులో పాల్గొని ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబించారు. ఈకార్యక్రమం సందర్భంగా “వన్ ఇండియా%-%వన్ నేషన్” నినాదాలతో యువత ప్రతిధ్వనించారు. గ్రామ ప్రజల, విద్యార్థుల, పోలీసు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.చివరగా సిఐ రాజు వర్మ, టూ కే రన్ లో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆపదలో ఉన్నవారికి తోచిన సహాయం చేసి ఆదుకుంటామని బచ్చన్నపేట మండల యువ నాయకులు బండారి రసూల్ , అఖిల్ మాల అన్నారు .కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన నల్ల రాజేందర్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజేందర్ మృతి చాలా బాధాకరమని ఆయన స్నేహితులందరం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీధర్ రెడ్డి,నాగకేశవ్,కార్తీక్, స్టాలిన్,అనిల్,కిరణ్,వెంకటేష్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు



## దళితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి.

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ బచ్చన్నపేట మండలం కేంద్రంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి. బచ్చన్నపేట మండల ఇన్చార్జి పాకాల కుమారస్వామి మాదిగ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇన్చార్జి గోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ ఈ దాడి జరిగి నేటికీ 20 రోజులు అవుతుంది ఇంతవరకు అరెస్టు చేయలేదు ముఖ్యంగా దళితులు ఉన్న స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు తిట్టడం లేదు అందుకే ఈ దాడికి పాల్పడ్డారు ఇది చీఫ్ జడ్జిస్ పై జరిగిన దాడి కాదు యావత్తు న్యాయవ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం అన్నిటికన్నా భారత రాజ్యాంగం మీద దాడి జరుగుతుంది ఇలాంటి ఘటన పునరావృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు .తక్షణమే ఢిల్లీ ప్రభుత్వం రాకేష్ కిషోర్ ను అరెస్టు చేయాలని నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి వాహనాలను ఏర్పాటు చేసుకొని హైదరాబాదు తరలివచ్చి విజయవంతం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారం చిరంజీవి మాదిగ, బందారపు నరేష్ మాదిగ, అల్వాల శ్రీకాంత్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు కంటెం కనకయ్య, బాబురావు మాదిగ, యాదగిరి మల్లయ్య మాదిగ ,చల్ల పురం శ్రీకాంత్ మాదిగ ,తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణలో ఇందిరమ్మ పాలన దేశానికే ఆదర్శం...

## ఘన నివాళులు అర్పించిన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందని నేటి తరానికి ఇందిరమ్మ పాలన ఆదర్శమని రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని లోని గెస్ట్ హౌస్ లో మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం లో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ,చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి తో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బచ్చన్నపేట ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . పోచన్నపేట పాఠశాలలో జరిగిన సంఘటనలో వెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకున్న మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని అభినందించారు. బచ్చన్నపేట టౌన్ లో రోడ్డు గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ రోడ్డును వెంటనే రిపేర్ చేయించాలని ఆర్ అండ్ బి, డి ఈ,కి ఫోన్లో మాట్లాడి తొందరగా రోడ్డు బాగు చేయించాలని కోరారు. అనంతరం కట్కూర్ గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. గ్రామంలో సీనియర్ నాయకుడు రాచూరి రాజయ్య కు శస్త్ర చికిత్స జరగగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. తర్వాత కాంగ్రెస్ నాయకుడు జంగిలి స్వామి కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు. విలేకరి సోదరుడి కుమారుని వివాహ విందుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .హౌసింగ్ పీడీకి ఫోన్లో మాట్లాడి కొన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళకు లోకేషన్ రాకుండా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో తొందరగా పరిష్కరించమని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు,జిల్లా రాజయ్య, నల్లగొని బాలకిషన్, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్ కుమార్,గుర్రపు బాలరాజ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వేణు వందన , కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్ , దిడిగా రమేష్ , యూసుఫ్, వేముల బాలరాజ్ , అంబాల ఆగయ్య, దేవరకొండ రమేష్ , చల్లరమేష్ రెడ్డి, సందెలరాము, అల్వాల రమేష్, వెంకటయ్య , దతరపు నరేష్, నీల రమేష్, భాస్కర్ రెడ్డి ,మల్లేష్ గౌడ్ , పుట్ట నరసింహులు,కోక్కల కొండ బాబు, నజీర్, జహంగీర్, పరమేశ్వర్ ,నాగుల్ మీరా, గంగారబోయిన శ్రీనివాస్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ కనకరాజు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# సూచికబోర్డులకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు

ప్రజా గొంతుక వర్ధన్నపేట వర్ధన్నపేట, అక్టోబర్ 31,వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఏపుగా పెరిగిన చెట్లు ప్రయాణానికి అడ్డుగా ఉన్నాయి.ఫలితంగా తరుచు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. రహదారి వెంట రోడ్డుకు ఏపుగా పెరిగిన చెట్లతో ఉప్పరపల్లి గ్రామం నుండి వచ్చే వాహనాలు జాతీయ రహదారి నుండి వెళ్తున్న వాహనదారులకు కనబడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఇటీవల కారు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. అదేవిధంగా చాలా మంది వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు.దింతోఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న సూచిక బోర్డులకు అడ్డుగా ఉన్న చెట్లతో పాటు రహదారి పైకి వచ్చిన చెట్టు కొమ్మలను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు ఓబిసి జిల్లా కార్యదర్శి నాంపల్లి యాదగిరి ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో వర్ధన్నపేట ఎస్సైలు సాయి బాబు, మేరుగు రాజు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా సొంత ఖర్చులతో చెట్లు తొలగించేందుకు సహాయం చేసిన ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరిని అభినందించారు.ఉప్పరపల్లి క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు కనిపించకపోవడంతో జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, పాదాచారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు శ్రీపాది సతీష్, ఉప్పరపల్లి కాంగ్రెస్ నాయకులు దాడి రాజు, మహమ్మద్ వలి, తదితరులు పాల్గొన్నారు.